
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 29, జనవరి 2025 | 16 పేజీలు






## స్థానిక సంస్థల ఎన్నికలకు
# రంగం సిద్ధం

మూడు రోజుల్లో మోగనున్న ఎన్నికల నగారా..?

మూడు రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్..?

ఎన్నికలకు అంతా సిద్ధంగా ఉండాలని మంత్రి సూచించినట్లు సమాచారం

స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రి ఆదేశం

హుజూర్నగర్ (గరిడేపల్లి) ప్రభాతవార్త :

2వ పేజీలో...



## రైతుబంధు నిలిపేసే పనిలో..
# రేవంత్ సర్కార్

రైతులను నిలువునా మోసం చేసిన రేవంత్‌రెడ్డి

రైతుబంధు నిలపేయాలని కుట్రలు

మసిపూసి మారేడు కాయలతో అధికార పీఠం ఎక్కిన కాంగ్రెస్

నల్లగొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఓవర్ యాక్షన్ చేస్తున్నారు

రైతు ధర్నాలో మాజీ మంత్రి కేటీఆర్

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త జనవరి 28: ఎన్నికల ముందు ప్రతీ ఎకరానికి రూ.15వేలని చెప్పి ఇప్పుడు రూ.12 మాత్రమే ఇస్తూ సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ రైతాంగాన్ని మోసం చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రైతుబంధును నిలిపేయాలని కుట్రలు చేస్తున్నట్లు తెలిపారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో రైతు మహా ధర్నా జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో నల్గొండలో నిర్మించిన ఐటీ టవర్ కళ తప్పిందని తెలిపారు. ధాన్యం దిగుబడిలో తెలంగాణ భారతదేశానికి నెంబర్ వన్ చేసిన కేసీఆర్ ప్రతి ఇంటికీ సాగునీరు ఇచ్చారని తెలిపారు. రేవంత్ రెడ్డి రైతు భరోసా ఇస్తాం అని మాట తప్పారని, రైతులను నిలువునా మోసం చేశారని పేర్కొన్నారు. కాంగ్రెస్ వస్తే రైతుబంధు ఆగిపోద్ది అన్నామని, అన్నట్లే జరిగిందన్నారు. ఓట్లప్పుడు మాత్రమే ఒక్కసారి రైతుబంధు వేశాడని, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చాయిగనుకనే మళ్ళీ డబ్బులు వేస్తామంటున్నారన్నారు. రుణమాఫీ కేవలం 40శాతం మందికి మాత్రమే చేశారన్నారు. ఇదే విషయంలో కాంగ్రెస్‌ను గ్రామ సభలలో ప్రజలు నిలదీస్తున్నారని తెలిపారు.

రైతులకు ప్రతీ ఎకరానికి రూ.15వేల రైతు భరోసా అని ఇప్పుడు రూ.12వేలు మాత్రమే ఇచ్చి మోసం చేస్తుండన్నారు. దరఖాస్తులు అడుగుతూ ప్రజలను నిలువునా మోసం చేస్తున్నారన్నారు. కేసీఆర్ ఆనవాళ్ల లేకుండా చేస్తా అన్నారని అందేకే ఇప్పుడు రైతుబంధు నిలిపివేయాలని రేవంత్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. రైతుబంధు

2లో..

## రెవెన్యూ గ్రామాలకు మూడు పథకాల
# ముహూర్తం ఎన్నడో?

-రైతు భరోసాకే పరిమితం
-ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, ఆత్మీయ భరోసా పథకాలు దూరం
-లబ్ధిదారుల్లో అయోమయం
-పథకాల అమలులో ధ్వంధ విధానాలు

భువనగిరి, ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపికలో ధ్వంధ విధానాలు అవలంభిస్తున్నట్లు కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. వాస్తవంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుంచి నాలుగు పథకాలను అమలు చేసి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే సంకల్పంతో ఈ నెల 21 నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహించింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి లబ్ధిదారుల నుంచి అసంతృప్తులు, ఆక్రోశాలు వెలువెత్తిన తరుణంలో అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం జరగవద్దనే లక్ష్యంతో తొలుత భావించిన నిర్ణయాన్ని వాయిదా వేసుకుంటూ 25 రాత్రి మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని లబ్ధిదారులను గుర్తించాలంటూ ఆదేశాలు అందడంతో ఆఘమేఘాల మీద అధికారులు లబ్ధిదారులను గుర్తించారు. అక్కడే అసలు సమస్యలు తలెత్తాయి.



2లో..



2లో..

మార్చిలోగా మహిళా సంఘాల ఎన్నికలు పూర్తి చేసేలా చర్యలు

సిబ్బందికి ఎన్నికలపై శిక్షణ ఇచ్చిన అధికారులు

ఎన్నికల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం

## ఎన్నికల నిర్వహణకు..
# కసరత్తు

### కొత్తవారికి ఎన్నికల్లో అవకాశం

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)
నేటి సమాజంలో మహిళలు పురుషులతో పాటు సమానంగా పోటీపడుతున్నారు. మహిళలు అందవొచ్చిన అవకాశాలను వినియోగించుకుని రాణిస్తున్నారు. ప్రభుత్వం కూడా మహిళలకు వివిధ పథకాలలో ప్రాధాన్యత కల్పిస్తున్నారు. ఈ క్రమంలో సద్వినియోగం చేసుకుంటున్న మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. మహిళా సాధికారత సాధించేలా ప్రభుత్వము తీసుకుంటున్న చర్యల్లో భాగంగా మహిళలు ప్రభుత్వ పథకాలను, ఉపాధి అవకాశాలను ఉపయోగించుకుంటున్నారు. ఇప్పటికే మహిళలకు ఉద్యోగ, రాజకీయ, ఉపాధి రంగాలలో సముచిత ప్రాధాన్యతను కల్పిస్తున్నారు. వివిధ రంగాల్లో

## రైతుబంధు నిలిపేసే పనిలో.. రేవంత్ సర్కార్

**(మొదటి పేజీ తరువాయి..)**

విషయంలో ఒక్కో రైతుకు రేవంత్‌రెడ్డి ఎకరానికి 17,500 బాకీ ఉన్నారని తెలిపారు.

నల్లగొండ నుంచే కాంగ్రెస్‌ను చీల్చిచెండాడే పోరాటం మొదలైందన్నారు. మంత్రులను ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు. నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి ఓవర్ యాక్షన్ చేస్తూ అసభ్యంగా మాట్లాడుతున్నారని తెలిపారు. కోమటిరెడ్డికి దమ్ముంటే మీటింగ్ పెట్టి ఏం అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. ఇక్కడి ప్రజల ఆదరణ చూస్తుంటే తాను రైతు ధర్నాకు వచ్చినట్లు లేదని విజయోత్సవ ర్యాలీకి వచ్చినట్లు ఉందని హర్షం వ్యక్తం చేశారు. నల్లగొండలో అడుగుపెట్టగానే మహాత్మా గాంధీ యూనివర్సిటీ దగ్గర మూడు నాలుగు వందల మంది విద్యార్థులు రోడ్డు మీదకు వచ్చారన్నారు. కేసీఆర్ పాలనలో తమకు అన్ని వస్తువులు ఉండేవని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గొడ్డుకారంతో అన్నం తినే దుస్థితి వచ్చిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ధర్నాకు భారీ సంఖ్యలో తరలివచ్చిన నల్గొండ రైతు బిడ్డలకు కృతజ్ఞతలు తెలిపారు.

మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ నల్లగొండలో కుక్క మూతి నేతలకు మేము భయపడం అని స్పష్టం చేశారు.

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రేవంత్‌రెడ్డి సర్కార్ పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో మధుసూదనా చారి, నిరంజన్ రెడ్డి, మహమూద్ అలీ, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, కౌశిక్ రెడ్డి, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర నాయక్, బడుగుల లింగయ్య యాదవ్, భాస్కరరావు, బొల్లం మల్లయ్య యాదవ్, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, నోముల భగత్, గాదరి కిషోర్, భూపాల్‌రెడ్డి, రసమయ బాలకిషన్, నోముల బాలరాజు యాదవ్, విజయసింహారెడ్డి, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# రెవెన్యూ గ్రామాలకు మూడు పథకాల ముహూర్తం ఎన్నడో ..?

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 73 మండలాల పరిధిలో 73 గ్రామాలను అధికారులు గుర్తించారు. అందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 గ్రామపంచాయతీలను ఎంపిక చేసి లబ్ధిదారులను గుర్తించారు. కాగా ... జిల్లాలో గుర్తించిన 17 గ్రామాల్లో ఆరు గ్రామపంచాయతీలు రెవెన్యూ గ్రామాలు కాకపోవడంతో రైతు భరోసాను ఎలా అమలు చేయాలో తీవ్ర గందరగోళానికి గురైన అధికారులు ఎట్టకేలకు రెవెన్యూ గ్రామాలను ప్రమాణించకగా తీసుకుని రైతు భరోసా పథకం అమలుకు శ్రీకారం చుట్టారు. వాస్తవంగా అధికారులు రైతు భరోసా కింద గ్రామపంచాయతీలుగా కొనసాగుతున్న గ్రామాల్లోని రైతులనే గుర్తించి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలలో రైతు భరోసా నిధులు మంజూరు అయినట్లు ప్రొసీడింగ్‌లు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. వాస్తవంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో అడ్డగూడూరు మండలం మానాయికుంట, ఆత్మకూరు(ఎం) మండలం తిమ్మాపురం, చౌటుప్పల్ మండలం మజీజ్‌గూడ, గుండాల మండలం బుజ్జుబావి, మోటకొండూర్ మండలంలోని కదిరేణిగూడెం, వలిగొండ మండలం నాతళ్ళగూడెం గ్రామాలు ప్రస్తుతం గ్రామపంచాయతీలుగా కొనసాగుతున్నాయే తప్ప రెవెన్యూ గ్రామాలుగా రూపు దిద్దుకోలేదు. దీంతో రైతు భరోసా నిధులను అమలు చేయడానికి ప్రస్తుతం రెవెన్యూ గ్రామాలు కాకుండా గ్రామపంచాయతీల్లో కొనసాగుతున్న సదరు గ్రామపంచాయతీలు ఏ రెవెన్యూ గ్రామాల రికార్డుల్లో రైతులు కొనసాగుతున్నారో సదరు రెవెన్యూ గ్రామాల పరిధిలోని రైతులందరికి ఎటువంటి ప్రొసీడింగ్‌లు ఇవ్వకపోయినప్పటికి రైతు భరోసా నిధులు మాత్రం సోమవారం సాయంత్రం రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి. దీంతో రెవెన్యూ గ్రామాల్లోని ప్రజలు రైతు భరోసా నిధులు అందినప్పటికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సంక్షేమ ఫలాల నిధులు తమకు ఎప్పుడు అందుతాయో తెలియని అయోమయ పరిస్థితులు నెలకొనడంతో తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ఇదే విషయాన్ని కొంతమంది లబ్ధిదారులు సంబంధిత అధికారులను నిలదీస్తే తాము ఏమీ చెప్పలేమని చేతులు ఎత్తేస్తున్నారే తప్ప స్పష్టమైన సమాధానాలు చెప్పలేకపోతున్నారు. వాస్తవంగా నాలుగు పథకాలను అమలు చేయడంలో భాగంగా ఎంపికైన అడ్డగూడూరు మండలం, మానాయికుంట గ్రామపంచాయతీ గట్టుసింగారం రెవెన్యూ పరిధిలోకి ఆత్మకూరు(ఎం) మండలం తిమ్మాపురం గ్రామపంచాయతీ, ఆత్మకూరు రెవెన్యూ చౌటుప్పల్ మండలం, మజీద్‌గూడెం గ్రామం. చిన్నకందుకూరు రెవెన్యూ, గుండాల మండలం జుజ్జిబావిగూడెం వెల్మజాల రెవెన్యూ గ్రామంలోకి, మోటకొంటూరు మండలం కదిరేణిగూడెం గ్రామపంచాయతీ జాడ రెవెన్యూ గ్రామంలోకి, వలిగొండ మండలం నాతళ్ళగూడెం గ్రామపంచాయతీ, పొద్దుటూరు రెవెన్యూ శివారులో భూముల రికార్డులు కొనసాగుతుండడంతో సదరు రెవెన్యూ గ్రామాల పరిధిలోని రైతులందరికి రైతు భరోసా నిధులు జమ అయ్యాయి. మిగిలిన మూడు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల గుర్తింపు మాత్రం రెవెన్యూ గ్రామాలకు సంబంధిత అధికారులు ఎటువంటి ప్రొసీటింగ్‌లు ఇవ్వకపోతుండడతో రైతు భరోసా నిధులకే పరిమితం అవుతున్నాయి. ప్రభుత్వం ఒకవైపు నిజమైన ఏ ఒక్క లబ్ధిదారుడికి వదలకుండా సంక్షేమ ఫలాలను అమలు చేయాలని సంకల్పిస్తే క్షేత్రస్థాయిలోని అధికారులు ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోకుండా దాటవేసే ధోరణి అవలంభించినందునే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాల అమలులో తీవ్ర గందరగోళం చోటుచేసుకుంటు ందని పలువురు మేధావులు అభిప్రాయప డుతున్నారు. ఇదే పరిస్థితి సూర్యాపేట, నల్గొండ జిల్లా పరిధిలో ఎంపికైన గ్రామాల్లో నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వం రెవెన్యూ గ్రామాలుగా ప్రమాణికంగా తీసుకుని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే నాలుగు పథకాల నిజమైన లబ్ధిదారులకు ప్రయోజనం కల్పించకపోతే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేసేందుకు విపక్ష నేతలు పావులు కదుపుతున్నట్లు తెలుస్తుంది.

## ఏసీబీ వలలో తిరుమలగిరి ఎస్సై, కానిస్టేబుల్

**తిరుమలగిరి జనవరి 28 ప్రభాతవార్త**




సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం పోలీస్ ఎస్ఐ వి సురేష్ కానిస్టేబుల్ నాగరాజు, ఏసీబీ వలలో మంగళవారం చిక్కుకున్నారు. ఈనెల 12న పి డి ఎస్ బియ్యంతో వెళ్తున్న డీసీఎంను తిరుమలగిరి పోలీసులు పట్టుకున్నారు. పట్టుబడిన వారు సిద్దిపేట జిల్లా వడ్డేపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ పేరు కూడా చెప్పడంతో అతనికి సంబంధం లేకున్నా కూడా అతనిపై కేసు చేస్తామని ఎస్సై సురేష్ బెదిరించి దూషించాడు. పట్టుబడిన డీసీఎం విషయంలో సంబంధం లేని వ్యక్తి చంద్రశేఖర్ పై కేసు నమోదు చేస్తామని బెదిరించడంతో ఎస్సై తో బేరం కుదురుకొని రూ. 3,00,000/ డిమాండ్ చేయాగా. సరేనని ఒప్పందం చేసుకొని ఈనెల 25 న తొర్రూర్ రోడ్డు లోని శ్రీ సాయి ఫిల్లింగ్ స్టేషన్ ఖాతాకు ఫోన్‌పే ద్వారా ఎస్సై సురేష్ కు రూ.30,000/ లంచం ఇచ్చాడు. 28న రూ.70,000/ రూపాయలు ఎస్సై కి ఇవ్వడానికి వచ్చి ఏసీబీకి సమాచారం అందించారు.ఫిర్యాదుదారు నుండి 70000 తీసుకుంటుండగా ఎస్ఐ సురేష్ ను, కానిస్టేబుల్ నాగరాజును పట్టుకున్నారు. ఏ ఈ సంబంధం లేకున్నా లంచం తీసుకున్నారని ఆయన ఆరోపించారు రూ.70,000/ లంచం స్వాధీనం చేసుకున్నారు. కళంకిత లంచంతో సంబంధం ఉన్న ఎస్సై సురేష్, కానిస్టేబుల్ నాగరాజు రెండు చేతి వేళ్ల రసాయన పరీక్షలో సానుకూల ఫలితాలు వచ్చాయి.ఫోన్‌పే ద్వారా రూ.10,000/ లంచం తన స్వంత ఖాతాకు డిమాండ్ చేసి స్వీకరించాడు. లంచం మొత్తం రూ. 1,40,000/ నిందితుడు ఎస్ఐ సురేష్ కు ఒక లక్ష రూపాయలు, కానిస్టేబుల్ నాగ రాజుకు రూ.40000 బాధితుల నుండి తీసు కున్నట్లు నిందితులు అంగీకరించారు. ఎస్సై సు రేష్ కానిస్టేబుల్ నాగరాజు లను అరెస్టు చేసి ఏసీబీ ప్రత్యేక న్యాయమూర్తి, నాంపల్లి, హైదరాబాద్‌లో కేసు విచారణ నిమిత్తం హాజరు పరుస్తున్నామని ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్లు ఏసీబీ డిఎస్పి జగదీష్ చందర్, సిఐలు వెంకట్రావు, రామారావు, సిబ్బంది శ్రీధర్ నరేష్ సంపత్ మొత్తం 17 మంది పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు కసరత్తు

**(మొదటి పేజీ తరువాయి..)**

పురుషులతో పాటు సమానంగా మహిళలు రాణి స్తున్నారు. ప్రభుత్వము ప్రవే శపెట్టి అమలు చేస్తున్న పలు పథకాలలో మ హిళలు ప్రముఖ పాత్ర వ హిస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలు, ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫాం కుట్టడం, చౌక ధరల దుకాణాల నిర్వహణ, కొవ్వొత్తులు తయారు చేయడము, డైరీ ఫార్మ్స్ నిర్వహణ తదితర పథకాలు పొందుతూ ఆర్థికంగా మహిళలు బలోపేతమవు తున్నారు. ఈ క్రమంలోనే మహిళా సంఘాలను ఏర్పాటు చేసి రుణ సౌకర్యాలను కల్పిస్తూ ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా ప్రభుత్వము అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. స్వయం సహాయక సంఘాలకు ఎన్నికలు కూడా నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం మహిళా సంఘాల ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. మార్చి నెలాఖరు నాటికి జిల్లా సమాఖ్య ఎన్నికలు పూర్తి చేసేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. గ్రామ, మండల, జిల్లా సమాఖ్యలకు అధ్యక్ష ఉపాధ్యక్షులను ఎన్నుకునే ప్రక్రియను జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు చేపట్టనున్నారు. ఎన్నికలు నిర్వహించేందుకుగాను జిల్లా స్థాయిలో అధికారులకు శిక్షణ కూడా ఇచ్చారు. ఏపీఎం లు , సీసీలకు ఇతర సిబ్బందికి జిల్లా స్థాయిలో శిక్షణ ఇచ్చారు. కుటుంబాలను పోషించుకుం టున్నారు. శ్రీనిధి రుణాలు కూడా మహిళలు పొందుతున్నారు. నెలవారీగా పొదుపు డబ్బులతో పాటు శ్రీనిధి రుణాల డబ్బులు కూడా బ్యాంకుల్లో జమ చేస్తున్నారు. ఈ విషయంలో మహిళా సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు నిర్వహిస్తున్న పాత్ర ఎనలేనిది. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా స్వయం సహాయక సంఘాలకు ఎన్నికలను మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించారు. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామాలు 23 మండలాలు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 1,73,630 మహిళా సంఘాలు ఉన్నాయి. ఈ సంఘాల్లో 20,83,644 మంది సభ్యులు ఉన్నారు. జరగబోయే ఎన్నికల్లో కొత్త వారికి అవకాశాలు ఇవ్వనున్నారు. ఒక్కొక్క సంఘంలో పది నుంచి 15 మంది వరకు సభ్యులు ఉంటారు. ఎన్నికల విధానము మూడు పద్ధతుల్లో ఉంటుంది. నిబంధనల ప్రకారం ఆసక్తి ఉన్న మహిళలకు సమావేశాలు నిర్వహించి ఏకగ్రీవము చేతులు పైకెత్తి ఎన్నుకోవడం చీటీలు రాసి సభ్యురాలు ఎన్నికకు మద్దతు తెలియజేయడము లాంటి మూడు పద్ధతుల్లో ఏదో ఒక పద్ధతిలో అధ్యక్ష ఉపాధ్యక్షులను ఎన్నుకోవచ్చు. సంఘాల ద్వారా ఎన్నికైన అధ్యక్షులు గ్రామ సంఘం అధ్యక్షురాలిని గ్రామ సమాఖ్య అధ్యక్షుల నుంచి మండల సమాఖ్య అధ్యక్షురాలని ఎన్నుకుంటారు. మండల అధ్యక్షులు అంతా కలిసి జిల్లా సమాఖ్య అధ్యక్షులను ఎన్నుకుంటారు. మండల స్థాయి మహిళా సంఘాల ఎన్నికల ప్రక్రియ ఫిబ్రవరి నెల ఆఖరి వరకు పూర్తి చేసి మార్చిలో జిల్లా సమాఖ్య ఎన్నికలు పూర్తి చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల నిర్వహణకు కసరత్తు జరుగుతుంది. నల్లగొండ జిల్లాలో 844 గ్రామపం చాయతీలు, 31 మండలాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామపంచాయతీలు 17 మండలాలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో ముందుగా గ్రామస్థాయిలో ఎన్నికలు ప్రారంభించి ఆ తర్వాత మండల జిల్లా స్థాయిలో ఎన్నికలు జరిపించేలా అధికారులు చర్యలు తీసుకుం టున్నారు. ఈ మేరకు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక చొరవ తీసుకుంటుంది.

## స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధం

**(మొదటి పేజీ తరువాయి..)**

రాష్ట్రంలో మరో మూడు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్నట్లు సమాచారం. ఈ మేరకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గం పార్టీ శ్రేణులతో ముందస్తుగా చర్చించినట్లు తెలిసింది. స్థానిక సంస్థలకు ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లుగా ఆయన పార్టీ శ్రేణులకు ఉప్పందించారు. ఎట్టి పరిస్థితిలో ఫిబ్రవరి నెల ఆఖరి వరకు స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేసే విధంగా రంగం సిద్ధమవుతున్నట్టుగా మంత్రి పార్టీ శ్రేణులకు సూచించినట్లు తెలిసింది. ఏది ఏమైనాప్పటికీ రెండు నియోజకవర్గాల్లో స్థానిక సంస్థలు ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుచుకునే విధంగా పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. రెండు నియోజకవర్గాల కు సంబంధించిన నాయకులు అందరితో ఆయన మంగళవారం రాత్రి జూమ్ మీటింగ్ నిర్వహించి ఈ సూచనలు చేసినట్లు సమాచారం. జనవరి 31న గ్రామ పంచాయతీల సర్పంచ్ ల పదవీకాలం ముగిసిన విషయం అందరికీ తెలిసిందే. ఇటీవల మున్సిపల్ శాఖలోని పదవీకాలం కూడా పూర్తయింది. దీంతో స్థానిక సంస్థలకు సంబంధించిన గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ లలో పదవీకాలం అన్ని పూర్తయ్యాయి. గత ఏడాది నుంచి గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్నారు. గత కొంతకాలంగా స్థానిక సంస్థల కోసం పార్టీల నాయకులు కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు. మంత్రి రెండు నియోజకవర్గాల ముఖ్య నాయకుల సమావేశంలో ప్రత్యేకంగా స్థానిక సంస్థల ఎన్నికల ప్రస్తావన తీసుకొచ్చి మూడు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు ఉన్నట్లు స్పష్టంగా చెప్పడంతో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేది ఖాయమని తెలుస్తుంది.

# 9 కేజీల గంజాయి స్వాధీనం

**కోదాడ, జనవరి 28, ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనంపై అక్రమంగా తరలిస్తున్న గంజాయిని మోతే మండల పరిధిలోని టోల్గేట్ వద్ద మంగళవారం స్వాధీనం చేసుకుని, ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి తెలిపారు మంగళవారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 27వ తారీఖున ఉదయం సమయంలో నమదగిన సమాచారం మేరకు మోతే ఎస్ఐ యాదవేందర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి మోతే మండల పరిధిలోని మామిళ్ళగూడెం శివారులోని సింగరేణి టోల్ ప్లాజా సమీపంలో గల బాల భాస్కర విజయ రామరాజు వెంచర్ లోఉండగా అదే సమయంలో ఖమ్మం వైపు నుండి స్కూటీపై వస్తున్న ముగ్గురు వ్యక్తులు టోల్ గేటు వద్ద పోలీసులు ఉన్నారా లేదా అని చూడడానికి స్కూటీ ఆపగా అనుమానం కలగడంతో ముగ్గురు వ్యక్తులను ఎస్ఐ తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన బుర్రా సాయికుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అల్లూరి సీతారామరాజు కాలనీకి చెందిన గుండి మురళీకృష్ణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాజుపేట కాలనీకి చెందిన భాణోత్ పణికుమార్ ను అదుపులకు తీసుకొని వారి వద్ద ఉన్నటువంటి బ్యాగ్ ను తనిఖీ చేయగా నాలుగు ప్యాకెట్లను గుర్తించారు వాటిని తనిఖీ చేయగా తొమ్మిది కేజీల పైగా గంజాయి ఉండడంతో వాటిని స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపారు. వాటితోపాటు రెండు సెల్ ఫోన్లను ఒక హీరో స్కూటీని స్వాధీనం చేసుకుని ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మునగాల సిఐ రామకృష్ణారెడ్డి, మోతే ఎస్ఐ యాదవేందర్ రెడ్డి, ఐడి పార్టీ హెడ్ కానిస్టేబుల్ బాల్స్ శ్రీనివాస్, సతీష్ నాయుడు, ఎల్లారెడ్డి, బండి శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# నేరాలు-దారుణాలు

## రైతు భరోసా పథకానికి దరఖాస్తు

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 28:** వ్యవసాయ పెట్టుబడి సహాయ పథకం 2024 25 యాసంగి పంటకు 01.01. 2025 వరకు కొత్తగా వచ్చిన పట్టాదారు పుస్తకం గల రైతులు దరఖాస్తులు చేసుకోవాలని అనుముల మండల ఏవో సరిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులకు పట్టాదారు పాసుపుస్తకం లేదా డిజిటల్ సంతకం అయిన జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు సేవింగ్ ఖాతా జిరాక్స్, పూర్తిగా నింపబడిన దరఖాస్తు ఫారం, గతంలో పెట్టుబడి సాయం వచ్చిన రైతులు బ్యాంకు అకౌంట్ నెంబర్ మార్పులు ఉంటే, బ్యాంక్ అకౌంట్ నెంబర్ మార్పు కావాల్సిన రైతుల దరఖాస్తు ఫారం పై నింపి సంబంధిత క్లస్టర్ అధికారికి అందజేయాలని తెలిపారు. దరఖాస్తు ను ఈనెల 31వ తేదీ వరకు చేసుకోవాలని తెలియజేశారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి హాజరైన బుసిరెడ్డి



**పెద్దవూర, జనవరి 27 ప్రభాతవార్త** పెద్దవూర మండల కేంద్రం, రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ నందు తుంగతుర్తి వాస్తవ్యులు అయినటువంటి నడ్డి నరేష్ యాదవ్ కవిత ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై వారి పుత్రుడు నడ్డి ఈశ్వర్ యాదవ్ని ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, ఉడతా మహేష్ యాదవ్, జానపాటి సత్యనారాయణ, జానపాటి కోటేష్, మేకల శివ, రామకృష్ణారెడ్డి, వెంకటయ్య, గజ్జల శివానంద రెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి, అనుముల కోటేష్, ఇస్రం లింగస్వామి, నితిన్, అనిల్ మరియు తుంగతుర్తి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా సాగర్ ఏరియా ఆసుపత్రిలో సౌకర్యాలు ...

ప్రజారోగ్యాని మెరుగు పరిచేలా మెరుగైన వైద్యం అందించేలా వైద్యులు కృషి చేయాలి



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 28** నాగార్జునసాగర్ ఏరియా ఆసుపత్రిలో ప్రైవేట్ ఆస్పత్రులకు పోటీపడే విధంగా వైద్య సౌకర్యాలు, ఆధునాతన యంత్ర పరికరాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం నాగార్జునసాగర్ ఏరియా హాస్పిటల్ ను ఆకస్మిక తనిఖీలు చేశారు, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఎం.హరి కృష్ణ, ఆస్పత్రి డాక్టర్లతో మాత, శిశు సంరక్షణ, ఓపి, క్యాజువాలిటీ, ఎమర్జెన్సీ, ఎం సి హెచ్, లేబర్ తదితర వార్డులను తదితర అంశాలపై సమీక్షించారు, ఏరియా ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నందున ప్రసవాలతో పాటు, మాత, శిశు సంరక్షణకు డాక్టర్లు కృషి చేయాలని అన్నారు, ఎమర్జెన్సీ, క్యాజువాలిటీ సేవలతో పాటు, సాధారణ ప్రసవాలను పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లకుండా ఏరియా ఆసుపత్రికి వచ్చి వైద్య సేవలు పొందాలని సూచించారు. సాగర్ ఏరియా ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని, ముఖ్యంగా అధునాతన యంత్ర పరికరాలు ఉన్నాయని, ఈ ఆసుపత్రికి ఎన్నో ఏళ్ల చరిత్ర ఉందని దివంగత ప్రధాని నెహ్రూ హయాంలో శంకుస్థాపన చేసిన ఈ ఆసుపత్రికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. అలాగే ఇక్కడి డాక్టర్లు సైతం ప్రతిభావంతులు ఉన్నారని, మంచి వైద్య సేవలు అందిస్తున్నారని ఆమె అభినందించారు. ఆస్పత్రికి కావాల్సిన ఏ ఎన్ ఎం లు, ఆశ వర్కర్లు, 102 అంబులెన్స్ వాహనం డ్రైవర్ ను త్వరలోనే ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పాత ఆస్పత్రి భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర ఎమ్మార్వో ఆస్పత్రి ఆర్ఎంవో, గైనకాలజిస్ట్, ఇతర డాక్టర్లు, రెవెన్యూ ఆర్ఐ దండా శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నేడు మున్సిపాలిటీ పాలకవర్గానికి సన్మానం



**హాలియా, ప్రభాతవార్త, జనవరి 28:** హాలియా మున్సిపాలిటీ పాలకవర్గం ఇటీవల వారి పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు బుధవారం హాలియా మున్సిపల్ కార్యాలయ సమావేశం మందిరంలో ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు హాలియా మున్సిపాలిటీ కమిషనర్ రామదుర్గారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమానికి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

## నల్లగొండకు తరలి వెళ్లిన టిఆర్ఎస్ నాయకులు



**హాలియా, ప్రభాతవార్త, జనవరి 28:** నల్లగొండ పట్టణంలో జరిగే రైతు మహాధర్నకు అనుముల మండలం, హాలియా మున్సిపాలిటీ నుండి టిఆర్ఎస్ నాయకులు, రైతులు, కార్యకర్తలు సాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా హాలియా మున్సిపాలిటీలో బైక్ ర్యాలీ నిర్వహించి నల్లగొండకు తరలి వెళ్లారు. నల్లగొండకు తరలి వెళ్లిన వారిలో నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు, రైతులు తదితరులు ఉన్నారు.

## లక్ష డప్పులు వెయ్యి గొంతుకల మహాసభను విజయవంతం చేయాలి

**దేవరకొండ, జనవరి 28, ప్రభాత వార్త:**



ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదులో జరిగే లక్ష డప్పుల ప్రదర్శనను భారీ బహిరంగ సభను ప్రతి గ్రామంలో ఉండబడిన డబ్బు కళాకారులు, మాదిగ ప్రజలు, మేధావులు, ఉద్యోగులు, మహిళలు, విద్యార్థులు , అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు, పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో స్థానిక ఐబి లో సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత, మందకృష్ణ మాదిగ అన్న 30 సంవత్సరాలుగా ఏబిసిడి వర్గీకరణ కావాలని ఉద్యమం చేసి సాధించుకున్న వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ దేశంలోనే మొట్టమొదటగా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తామని హామీ ఇచ్చి అమలు పరచడంలో జాప్యం చేస్తుంది కనుక వర్గీకరణ కోరుకునే ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఉన్న మాదిగ ,మాదిగ ఉపకులాల ప్రజలు డప్పులతో హైదరాబాద్ కు వేలాదిగా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు,

## రోడ్డు భద్రత పై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలి

**మునగాల, జనవరి 28 ప్రభాతవార్త**



రోడ్డు భద్రత పై విద్యార్థులు తగిన అవగాహన కలిగి ఉండాలని కోదాడ మోటార్ వెహికల్ అధికారి షేక్ జిలాని తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక న్యూ ప్రజ్ఞా పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బస్సుల్లో ఆటోల్లో ద్విచక్ర వాహనాల్లో సైకిళ్లపై పాఠశాలకు వచ్చేటప్పుడు తిరిగి వెళ్లేటప్పుడు రోడ్డుపై ప్రయాణించే సందర్భంలో రోడ్డు ట్రాఫిక్ నియమ నిబంధనల ప్రకారం ప్రయాణించాలని అన్నారు. రోడ్లపై మైనర్లు వాహనాలు నడపరాదని సూచించారు. రోడ్డు భద్రత నియమాలను పాటించి సురక్షితమైన ప్రయాణాలు చేయాలని కోరారు. విద్యార్థులు వారి వారి తల్లిదండ్రులను చైతన్య పరుస్తూ ప్రయాణాలు చేసేలా చూడాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లలో వెళ్లేవారు సీటు బెల్టు వేసుకోవాలని తెలిపారు. అతివేగం అజాగ్రత్తతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని పరిమితి వేగంతో ప్రయాణాలు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కాంసాని. కృష్ణమూర్తి ఎంవిఐ సిబ్బంది నాగేశ్వరరావు ఉపాధ్యాయులు మహేష్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి

నడిగూడెం,జనవరి 28, ప్రభాతవార్త



సమాచార హక్కు వికాస సమితి సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 క్యాలెండర్ ను తెలంగాణ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు కొదుమూరి దయాకర్ రావు అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మాత్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరణ చేశారు. క్యాలండర్ ఆవిష్కరించిన ఆనంతరం మాట్లాడుతూ అవినీతి నిర్మలనలో కొరకు సమాచార హక్కు చట్టంను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేస్తూన్న వికాస సమితి కృషి అభినంద నీయమని ఆన్నారు. సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మేధావులు విద్యావంతులు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. యూపీఏ పాలనలో ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ సమాచార హక్కు చట్టాన్ని 2005 సంవత్సరంలో అమలులోకి తెచ్చిన తరువాత పాలనలో పారదర్శకత ,జవాబుదారీతనం పెరిగిందని అన్నారు. గతంలోని పాలకులు సమాచార హక్కు చట్టం స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరించారని ఆ తీరు సరైంది కాదని అన్నారు. పారదర్శకత పాలన కొరకు అవినీతి రహిత అధికారులను కీలక స్థానాల్లో నియమించడం ద్వారా సమాచార హక్కు చట్టం ద్వారానే అవినీతి నిర్మూలన సాధ్యమవుతుందని , ప్రజా పాలన తో ప్రస్తుత ప్రభుత్వం సమాచార కమిషనర్లను త్వరలో పాం దర్శకంగా నియమిస్తుందని ఆన్నారు. సమాచార హక్కు వికాస సమితి కార్యకర్తలు ప్రభుత్వ పథకాలు అర్హులు పొందేవిధంగా,, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం అయ్యేలా సమాచార కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో చూడాలని ఆన్నారు.క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎ హేమలత, వేమిశెట్టి వెంకటేశ్వరరావు. సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి చేకూరి శివ, జిల్లా కార్యదర్శి కిన్నెర ఉపేందర్ రావు, కోదాడ నియోజక వర్గ అధ్యక్షుడు పగిడిపల్లి ఏసుపాదం. కోదాడ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి బాజీ, కోశాధికారి పాతకోటి రామారావు, సంతోష్ రోషన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, డ్రగ్స్,గంజాయి లపై విద్యార్థులకు అవగాహన

**యువత సామాజిక భద్రతపై అవగాహన కలిగి ఉండాలి**
**దేశ భవిష్యత్తు యువత నడవడికపై ఆధారపడి ఉంది**
**ప్రమాదాలు,చెడు అలవాట్లు,గుర్తించాలి.**
**కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి,**
**మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎంపీ జిలాని**



**అనంతగిరి జనవరి 28 ప్రభాత వార్త:** సామాజిక అంశాలు, రోడ్డు భద్రత మాదకద్రవ్యాల నిర్మూలన పై అనంతగిరి పరిధిలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు కళాబృందం సభ్యులు సామాజిక అంశాలు, రోడ్డు ప్రమాదాలు, మాదకద్రవ్యాల నిర్మూలన యువత ఆదర్శాలు యువత లక్ష్యాలు పలు అంశాలపై ఆటపాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలు చెడు అలవాట్లకు లోనై వారి బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారు, తద్వారా దేశం యువశక్తిని కోల్పోతుంది. ఇలాంటి పరిణామాలు అభివృద్ధిని సామాజిక భద్రతను దెబ్బతీస్తాయని,ప్రతి ఒక్క విద్యార్థి యువత సామాజిక భద్రతపై అవగాహన కలిగి ఉండాలని సమాజంలో మంచి చెడుల పట్ల స్పృహ ఉండాలని ప్రమాదాలను గుర్తించాలని కోరారు.అదేవిధంగా ఎం.వి.ఐ ఎండి జిలాని మాట్లాడుతూ ఒక వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించడం వల్ల వారి కుటుంబం వీధిపాలవుతుందని రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలని మరీ ముఖ్యంగా యువత అజాగ్రత్తగా వాహనాలు నడపొద్దని కోరారు. మాదకద్రవ్యాలను నిర్మూలించడంలో యువత ప్రాథమిక భూమిక పోషించాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, తల్లి దండ్రుల కష్టాలను తెలుసుకోవాలని, విద్యార్థిని విద్యార్థులు అందరూ నైతిక విలువలను పెంపొందించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి,స్థానిక ఎస్సై నవీన్ కుమార్, నందు అనురాగ్ ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ చైర్మన్ జయపాల్ రెడ్డి,ఏవో పాండురంగ ప్రసాద్,భూపతి రావు, ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎమ్ వి శివప్రసాద్,జాతీయ సేవా సంస్థ కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు,పోలీస్ కళాబృందం ఇన్చార్జ్ యల్లయ్య, గోపయ్య, కృష్ణ,నాగార్జున,ఈశ్వర చారి,గురులింగం, పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ జానీ పాషా,రవీందర్ నాయక్,సాయి కృష్ణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డులో పేర్లు నమోదు చేసుకోవాలి

**నడిగూడెం, జనవరి 28, ప్రభాతవార్త** నిర్మాణరంగ కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వేడనాడాలని సీఐటీయూ సూర్యపేట జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ అన్నారు. నడిగూడెం మండల కేంద్రంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘం మండల అధ్యక్షులు పల్లపు తిరుమలేశు అధ్యక్షతన మండల కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యల్క సోమయ్య గౌడ్ మాట్లాడుతూ కార్మికులందరూ వెల్ఫేర్ బోర్డులో పేరు నమోదు చేసుకోవాలని, సకాలంలో రెన్యువల్ రెన్యువల్ చేయించుకొని సంక్షేమ పథకాలకు అర్హులుగా ఉండాలన్నారు. అందమైన భవనాలు బహుళ అంతస్తులు నిర్మించే భవన నిర్మాణ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యతనివ్వాలని వెల్ఫేర్ బోర్డులో ఉన్న వేల క్లైములకు నిధులు మంజూరు చేయాలని, 60 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి 6000 రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వల్లెపు శ్రీనివాస్ మండల అధ్యక్షులు పల్లపు తిరుమలేశు మండల ప్రధాన కార్యదర్శి చిక్కుల ఉపేందర్ కోశాధికారి గోలి వీరబాబు గుంజ మురళి వేముల రాములు బండారు శ్రీనివాస్ మాతంగి వీరయ్య రాయపూడి శ్రీను కోడి రమేష్ కోటి రసూల్ కొల్లూరి రామకృష్ణ అంజి తదితరులు పాల్గొన్నారు.



# పద్మశ్రీ అవార్డుగ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



**మునగాల జనవరి 28 ప్రభాతవార్త** మండలకేంద్రంలో స్థానికఅంబేద్కర్ విగ్రహంవద్ద ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ ఎం.ఎస్.పి.జిల్లా, మండల నాయకులు పాల్గొని మాట్లాడుతూ, సామాజిక న్యాయపోరాటం యోధుడు మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేసి ఏబిసిడి వర్గీకరణ సాధించారని కొనియాడారు. పోరాటాల ఫలితంగానే నేడు ఏబిసిడి వారికి కన్నా జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి.ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గుడిపాటి కనకయ్య జిల్లాప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ జిలా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, వికలాంగులహక్కుల పోరాట సమితి జిల్లాఅధికార ప్రతినిధి పేరెల్లి బాబు మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను,మాజీమండల అధ్యక్షుడు లంజపల్లి శ్రీను, మొలుగూరి వెంకటేశ్వర్లు, తాళ్లపాక వీరబాబు, రేపాల గ్రామశాఖ అధ్యక్షులుమేరిగ వెంకటేశ్వర్లు,గుండెపంగు వీరబాబు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తాళ్లపాక బాబు, తాళ్లపాక అర్జున్,తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



# జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునికి అభినందన



**కోదాడ, జనవరి 28, ప్రభాతవార్త:** సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన వెంపటి వెంకటేశ్వరరావును టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు అభినందించారు మంగళవారం వారి నివాస గృహంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జిల్లాలో ఆర్యవైశ్య సంఘ పటిష్టతకు, అభ్యుదయానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వంగవీటి గురునాథం, వెంపటి వెంకటేశ్వరరావు, బండారు శ్రీనివాసరావు, షేకు రమేష్, గుడు గుంట్ల సాయి ,యాద కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ స్కీమ్ కు వ్యతిరేకం గా ఉపాధ్యాయుల నిరసన

కోదాడ టౌన్ జనవరి 28 ప్రభతవార్త.



కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ ను వ్యతిరేకిస్తూ టి ఎస్ సి పి ఎస్ ఈ యూ ఆధ్వర్యంలో స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వ హించారు. భోజన విరామం సమయం లో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేసినారు. నూతన పెన్షన్ స్కీమ్ కు వ్యతిరేకం గా దేశవ్యాప్తంగా ఈ నెల 28న నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మారకండేయుల్, బడుగుల సైదులు, ముక్తార్, వేణు కుమార్ , జానకిరామ్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఆర్ ఎఫ్ చెక్కు పంపిణీ

చిలుకూరు జనవరి 28 ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన మరీదు అంజమ్మ భర్త రామకృష్ణ అనారోగ్యంతో ప్రైవేటు హాస్పటల్లో వైద్యం చేయించుకుని సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా బాధితులకు 43 వేల రూపాయల చెక్కు ప్రభుత్వ నుండి మంజూర అయింది హత్య చెక్కును మంగళవారం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కార్యాలయంలో శేఖర్ రెడ్డి చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి పుల్లారావు చేతుల మీదుగా బాధితులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొల్లు నాగయ్య కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్. కె సొందుమియా తదితరులు పాల్గొన్నారు

## కొండమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డ్రోన్ ద్వారా మందులు

*బీబీనగర్ జనవరి 28, ప్రభాతవార్త:*

మండలంలోని కొండమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎయిమ్స్ ఆసుపత్రికి చెందిన శాస్త్రవేత్త నందకిషోర్ తయారుచేసిన డ్రోన్ ద్వారా మంగళవారం టీబి పాజిటివ్ కేస్ కు సంబంధించి మందులను స్వీకరించారు. డ్రోన్ ద్వారా ఎప్పటికప్పుడు సేకరించిన రక్తపు శాంపిల్స్ చేరవేయడం



అవసరమైన మందులను డ్రోన్ ద్వారా చేరవేయడం పట్ల వైద్య సిబ్బంది సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్, ఎం ఓ నాగజ్యోతి, ఎంపీ హెచ్ఎస్ ఎఫ్ విజయ శ్రీ, రాకేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## తొగట సంఘానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

*భువనగిరి రూరల్ జనవరి 28 ప్రభాతవార్త*

:తెలంగాణ రాష్ట్రంలో గుర్తింపు పొందిన కుల సంఘాల జాబితాలో తోగట సంఘం ను చేర్చాలని యూనివర్సల్ తొగట క్రిస్టియన్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిన్నాబత్తిని బాలరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసి వినతి పత్రం సమర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తెలంగాణ ప్రభుత్వం గుర్తించిన సంఘాల జాబితాలో చేర్చాలని, అన్ని కుల సంఘాలకు ఉన్నట్లే తొగట సంఘానికి మండల, జిల్లా రాష్ట్రస్థాయిలో స్వంత భవనాలను ఏర్పాటు చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ కల్పించాలని, తొగట సంఘస్తులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం



ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి పరిష్కరించుటకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బడుగు బలహీన వర్గాల సమస్యలను తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు గోవింద్. చిన్నయ్య, పసల బాలరాజు, తదితర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రైతు మహ ధర్నాకు బయలుదేరి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు

*బీబీనగర్ జనవరి 28, ప్రభాతవార్త:*

నల్లగొండలో జరిగిన రైతు మహాదారులకు బీబీనగర్ మండలా3నికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు తమ కార్యకర్తలతో బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్ల గారి శ్రీనివాస్ గుప్త, భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలను లావణ్య దేవేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్, నాయకులు పిట్టల అశోక్, గోలి సంతోష్



రెడ్డి, గుంటిపల్లి లక్ష్మీనారాయణ, జక్కి నగేష్, దేవరకొండ శ్రీనివాస్, ఎండి మిట్టు, దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొంతం భాస్కర్ గౌడ్, పొట్ట అంజి శివ, కుశంగల మురళి, జక్కి నర్సింహ్మా, కాటం గౌడ్, కట్ట నరేష్, మహేష్ శివ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ ప్రకటించడం పట్ల హర్షం

**ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం**

*భువనగిరి రూరల్ జనవరి 28 ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం మందకృష్ణ మాదిగకి పద్మశ్రీ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి పార్టీ పట్టణాధ్యక్షుడు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, నరేంద్ర మోడీ చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, ఎస్సీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు అశోక్ లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి విద్యార్థి దశ నుండే అనేక ఉద్యమాలు చేసి ప్రభుత్వాలపై పోరాటాలు చేసినటువంటి మందకృష్ణకు పద్మశ్రీ ప్రకటించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నర్ల నర్సింగరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, చందుపట్ల



వెంకటేశ్వరరావు, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీను, జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వైజయంతి, ఉడుత భాస్కర్, సుర్వి శ్రీనివాస్, మేడి కోటేష్, నీలం రమేష్, నల్ల మాస సుమ, మండల అధ్యక్షులు ధీర్కా సురేష్ రెడ్డి, రాళ్ల బండి కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు సరైన పత్రాలు కలిగివుండాలి

*మద్దిరాల/ జనవరి 28: ప్రభాతవార్త:*

వాహనదారులు తప్పనిసరిగా ధ్రువ ప్రతాలను, డ్రైవింగ్ లైసెన్స్, కలిగి ఉండాలని ఎస్ఐ వీరన్న అన్నారు. మంగళవారం రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా సరైన ధ్రువ పత్రాలు లేని వాహనాల గురించి మద్దిరాల లో హైవే వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పక హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల ధ్రువపత్రాలను దగ్గర ఉంచుకోవాలని అన్నారు వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలు వెంట తెచ్చుకోవాలి



వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లను చెల్లించాలని వాహనదారులకు సూచించారు. పోలీసులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు . కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, వాహన చోదకులు

## భువనగిరి వార్త



## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

*ఆత్మకూరు(ఎం) జనవరి 27 ప్రభాతవార్త:*



అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మాజీ జడ్పీటీసీ నరేందర్ గుప్తా అన్నారు. ఈ సందర్భంగా వారు మాట ్లాడుతూ సంక్షేమ పథకాలు, ప్రయె ాజనాలు ప్రతి ఒక్కరికీ అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తు ందన్నారు. ఈ మేరకు అందరికి లబ్ధి చేకూరేలా చూస్తున్నామన్నారు. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతరం ప్రక్రియ అని, భూమి లేని నిరుపేదలందరికీ సంవత్సరానికి రూ.12,000 వేల రూపాయలు, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఈ నాలుగు పథకాలను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నదని, ఈ మేరకు అందరికి లబ్ధిచూకూరేలా చూస్తునా ్నమన్నారు. ఎవరైనా ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకొని వారు ఇప్పుడు దరఖాస్తు చేసుకోవచ్చుని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నారన్ని, అర్హులై నప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు, ఇండ్లు కూడా ఇవ్వలేదాని, రైతులను మోసం చేసిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోరే పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు వస్తాయి దరఖాస్తు చేసుకోని వాళ్ళు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా పైళ్ల సోమిరెడ్డి నియామకం

*మోత్కూరు జనవరి 28 ప్రభాతవార్త*



రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అండం సంజీవరెడ్డి మోత్కూర్ మండలం మాజీ మండల పార్టీ అధ్యక్షుడు జిల్లా కాంగ్రెస్ నాయకుడు పార్టీని నమ్ముకుని కాంగ్రెస్ పార్టీకి అంకితమైన పైల సోమిరెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు అండం సంజీవరెడ్డి మంగళవారం కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు ో మోత్కూరు మండలం ఎంపీపీగా బాధ్యతలు చేపట్టి మోత్కూర్ మండలంలో ప్రతిపక్ష పార్టీలో 10 సంవత్సరాలు పార్టీ కార్యకర్తలకు అండగా ఉండి పార్టీ గెలుపు కోసం నిలివి రామంగా కృషి చేసినందుకు పార్టీ అధిష్టానం గుర్తించి జిల్లా ఉపాధ్యక్షులు నియమించినందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు తన నియామకాన సహకరించిన పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ కు జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ప్రభుత్వ చీఫ్ విప్పు బీర్ల ఐలయ్యకు మునుగోడు శాసనసభలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఎంపీ చామల్ కిరణ్ కుమార్ కి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామ్యులకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు

## నల్లగొండ రైతు మహా ధర్నా కు తరలి వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు

*మోతె .. జనవరి 28 ప్రభాతవార్త..*


కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని బి ఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పల్సు మాల్సూర్ అన్నారు. మంగళవారం సర్వారం నుండి నల్లగొండలో జరిగే రైతు మహాధర్నా కు తరలి వెళ్లారు. ప్రభుత్వం రైతులను మోసం చేస్తూ పాలన సాగిస్తుందని మండిపడ్డారు. రైతు భరోసా ఎకరానికి 15000, ఇస్తానని చెప్పి కేవలం 12 వేలకే పరిమితమైందని కౌలు రైతులను గుర్తించకపోవడం దారుణం అన్నారు . రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేలా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేపట్టిన రైతు మహా ధర్నా కు ప్రజలంతా మద్దతిస్తున్నారని తెలిపారు. రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మిక్కిలినేని సతీష్ , గ్రామ ప్రధాన కార్యదర్శి వడ్డెర వీరయ్య, గ్రామ నాయకులు చల్లమర్ల శ్రీధర్, ఉప్పుల



మల్లయ్య, ఉప్పుల చౌదయ్య, పాల్గొన్నారు.

# అక్రమ డిప్యూటేషన్ రద్దు చేయాలి

...సిలువేరు నారాయణ



**చింతపల్లి,జనవరి28,ప్రభాతవార్త:** అక్రమంగా చింతపల్లి మండలంలో డ్యూటేషన్‌లపై పని చేస్తున్న ఉపాద్యాయులను వారివారి పాఠశాలలకు పంపించాలని టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిలువేరు నారాయణ,ముసుగు ఆనంద్ బాబులు మండల విద్యాధికారి నీరుడు అంజయ్యకు మంగళవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సిలువేరు నారాయణ మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ ,నిబంధనలకు విరుద్ధంగా తమ సొంత ప్రయోజనాలకోసం హైద్రాబాద్‌కు దగ్గరగా ఉన్న చింతపల్లి మండలానికి అనేకమంది ఉపాద్యాయయులు అక్రమ డిప్యూటేషన్‌లపై వచ్చి మండల కేంద్రాన్ని పునరావాస కేంద్రంగా మార్చుకుని విధులు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. అక్రమ డిప్యూటేషన్‌లను రద్దు చేసి ఉపాద్యాయుని వారివారి స్థానంలో విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేనియెడల టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఎంఈవో,డిఈవో కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.అక్రమ డిప్యూటేషన్‌లో పై విధులు నిర్వహిస్తున్న నాగేంద్రమ్మ,ఎస్జీజి ఎంపిపిఎస్ గన్యా నాయక్ తండా,కొండమల్లేపల్లి మండలం నుండి ఎంపిపిఎస్ పోలేపల్లి రాంనగర్‌లో పని చేస్తున్నారని,ప్రియాంక,ఎస్జీటి ఎంపిపిఎస్ నేల్వలపల్లి నుండి ఎంపిపిఎస్ పోలేపల్లి రాంనగర్‌లో విధులు నిర్వహిస్తున్నారన్నారు.శైలజ ఎస్‌జిటి ఎంపిపిఎస్ దాసర్లపల్లి,నేరేడుగొమ్ము మండలం నుండి ఎంపిపిఎస్ గోడకొండ్లలో పని చేస్తున్నారు,గీత ఎస్జీటి ఎంపిపిఎస్ ఖీల్ల బజార్ ,దేవరకొండ మండలం నుండి ఎంపిపిఎస్ గోడకొండ్లలో పని చేస్తున్నారు.శిల్ప ఎస్జీటి ఎంపిపిఎస్ చెరుకుపల్లి ,డిండి మండలంనుండి ఎంపిపిఎస్ గోడకొండలో పని చేస్తున్నారు. జ్యోత్స్న ఎస్డీటి ఎంపిపిఎస్ చింతపల్లి నుండి ఎంపిపిఎస్ ఖిల్లా బజార్,దేవరకొండ మండలంలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఉపాద్యాయులందరినీ వారివారి పాఠశాలలకు పంపించి అక్కడ చదువుకుంటున్న బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# యువతేజం క్రీడా పోటీల్లో పాల్గొనాలి

శాలిగౌరారం సిఐ కొండల్ రెడ్డి



**కట్టంగూర్, జనవరి 28, ప్రభాతవార్త** మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే కబడ్డీ క్రీడా పోటీల్లో యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నకిరేకల్ గ్రామీణ సిఐ కొండల్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. అనంతరం సిఐ కొండల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆధ్వర్యంలో యువతలో మార్పు తీసుకువచ్చి వారిలో ఉత్సాహం కల్పించి తద్వారా సత్ప్రవర్తన భావనను కల్పించే ఉద్దేశంతో ఈ క్రీడా పోటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల,డివిజన్, జిల్లాస్థాయిలో కబడ్డీ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామాలలో ఆసక్తిగల యువకులు కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు వచ్చేనెల రెండవ తేదీ వరకు తమ జట్టు జాబితాను స్థానిక పోలీస్ స్టేషన్లలో అందించాలని కోరారు. ఆ తర్వాత మండలస్థాయిలో క్రీడా పోటీలను నిర్వహించి అందులో గెలుపొందిన వారికి డివిజన్ స్థాయిలో అక్కడినుండి జిల్లా స్థాయిలో క్రీడలు నిర్వహించి విజేతలకు నగదు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో విజేతలకు ప్రథమ బహుమతి రూ. 5000, ద్వితీయ బహుమతి రూ.2500, తృతీయ బహుమతి రూ.1500 చొప్పున, డివిజన్ స్థాయిలో ప్రథమ బహుమతి రూ.10000, ద్వితీయ బహుమతి రూ.5000, తృతీయ బహుమతి రూ.2500, జిల్లాస్థాయి విజేతలకు ప్రథమ బహుమతి రూ.25,000, ద్వితీయ బహుమతి రూ.15,000, తృతీయ బహుమతి పదివేల చొప్పున నగదు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ క్రీడా పోటీల్లో యువజన జట్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్, శాలిగౌరారం సబ్ ఇన్స్పెక్టర్లు ఎం. రవీందర్, సైదులులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

*మునుగోడు,జనవరి28,ప్రభాతవార్త:*

ఆపదలో అండగా ఉంటూ అందరి మంచికోరే వ్యక్తి బిఆర్ఎస్ కుటుంబ సభ్యుడు భీమనపల్లి యాదయ్య మరణం బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు.మరణించిన యాదయ్య కుటుంబానికి ధైర్యం చెబుతూ ,అండగా ఉంటామని అన్నారు.వారి కుటుంబ సభ్యులకు 18,500 రూపాయల ఆర్థిక సహాయాన్ని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డోకూరి వేణుగోపాల్‌రెడ్డి, నెల్లికంటి యాదయ్య, వీరమల్ల పురుషోత్తం, మొగుదాల శ్యామల, దాసరి శ్రీశైలం, దాం శంకర్,డాక్టర్ వెంకటేశం,వీరమల్ల క్రాంతి, గ్రామశాఖ అధ్యక్షులు బోపపర్తి సురేందర్ అధ్వర్యంలో మంగళ వారం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎడ్ల రామలింగయ్య,సూర శంకరయ్యయ, రమేష్,సాయిలు,వసంత్‌గౌడ్, వీరమల్ల కాశయ్య,సూర రమేష్,బూస నరసింహ, బోయపర్తి సైదులు,జీడిమెట్ల సైదులు,వీరమల్ల గోపాల్,ముక్తేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.



## అంగన్వాడీ కేంద్రానికి వంట సామాగ్రి అందజేత

...కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు



**మునుగోడు,జనవరి28,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రెండవ అంగన్వాడీ కేంద్రానికి వంట సామాగ్రీని తమ సొంత ఖర్చులతో కాంగ్రెస్ పార్టీ పట్టణ అద్యక్షులు ఆరేళ్ల సైదులు మంగళవారం అంగన్వాడీ టీచర్ పద్మకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు.కేంద్రంలో చిన్నారుల ఎదుగుదలకు ప్రభుత్వం అందిస్తున్న బాలామృతం గురించి అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రంలోని అంగన్వాడీ టీచర్లు కోరితే చిన్నారుల మానసిక ఉల్లాసానికి అవసరమైన ఆట వస్తువులను అందించడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు.

## మునుగోడు వార్త

## శ్రీ కంఠమహేశ్వరస్వామి సురమాంబ విగ్రహ ప్రతిష్టాపన,కళ్యాణ మహోత్సవం

కొరిమి ఓంకారంకు ఆహ్వాన పత్రిక అందించిన గౌడ సంఘం నాయకులు



**చండూరు రూరల్,జనవరి28,ప్రభాతవార్త:** శ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి, సురమాంబ తల్లి విగ్రహ ప్రతిష్టాపన,కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను మండలంలోని ఇడికుడ గ్రామానికి చెందిన గౌడసంఘం నాయకులు మంగళ వారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారంకు అందజేశారు. కార్య క్రమంలో భాగంగా ఫిబ్రవరి 1న శనివారం బోనాలు,అదేవిదంగా కళ్యాణ మహోత్సవం కార్యక్రమం జరుగుతున్నట్లు గౌడ సంఘం ,టెంపుల్ చైర్మన్ బోయపల్లి రాజుగౌడ్,బోయపల్లి సత్తయ్యలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పతంగి గిరిగౌడ్,బోయపల్లి రమేష్,వీరమల్ల మల్లేష్,పంతంగి పెద్ద లింగయ్య,వీరమల్ల తిరుమలేష్,గౌని లింగస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన సదస్సు

*చింతపల్లి,జనవరి28,ప్రభాతవార్త:*



జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ ఆదేశాలమేరకు చింతపల్లి మండల కేంద్రంలోని టిఎస్ ఆదర్శ పాఠశాలలో మంగళవారం జాగృతి పోలీస్ కళా బృందం రహదారుల భద్రతపై విద్యార్థులకు ఆటపాటలతో అవగాహన కల్పించి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.న రహదారి నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు.అతివేగం ప్రమాదాలకు కారణమని,లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం,మైనర్లు వాహనాలు తీసుకోవడం నేరమన్నారు. మైనర్లకు తమ వాహనాలు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.త్రిబుల్ రైడింగ్ చట్టరీత్యా నేరమని అన్నారు. లైసెన్స్ లేనివారిని డ్రైవర్లుగా స్కూల్‌వ్యాన్‌లకు నియమించవద్దని అవగాహనతో వాహనాలు నడుపుకోవాలని అన్నారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాద్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## డియల్పీఓ సందర్శన

*కట్టంగూర్, జనవరి 28, ప్రభాతవార్త*







మండలంలోని మునుకుంట్ల నారగూడెం, నల్లకుంటబోళ్ళు, పందనపల్లి, చెర్వు అన్నారం, అయిటి పాముల గ్రామ పంచాయతీలను మంగళవారం డీఎల్ పీఓ వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. ఈ సంద´ర్భంగా ఆయా గ్రామాల్లోని కంపోస్టు షెడ్లు, వైకుంఠ ధామాలను పరిశీలించి ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులకు పలు సూచనలు చేశారు.

# పెద్దకాపర్తిలో కేటీఆర్ కు ఘన స్వాగతం

### బీఆర్ఎస్ జెండాను ఎగురవేసిన కేటీఆర్

**చిట్యాల రూరల్, జనవరి 28, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడాన్ని నిరసిస్తూ మంగళవారం నల్లగొండ క్లాక్ టవర్ కూడలిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు వెళుతున్న పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్)కు చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీ దిమ్మెపై ఆయన బీఆర్ఎస్ జెండాను ఎగురవేసి అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. పలువురు నాయకులు, కార్యకర్తలు కేటీఆర్ సీఎం, సీఎం అంటూ నినాదాలు చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతు ధర్నాకు తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో మాజీ హోంమంత్రి మహమూద్ అలీ, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు గెల్లు శ్రీనివాస్ యాదవ్, పల్లె రవికుమార్ గౌడ్, దూదిమెట్ల బాలరాజు యాదవ్, ఏఎంసీ మాజీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మండల బీఆర్ఎస్ ప్రధానకార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీలు జనగాం నర్సింహ్మాగౌడ్, పెద్దబోయిన సత్తయ్య యాదవ్, దేవరపల్లి సత్తిరెడ్డి, కొయగూర నర్సింహా, పార్టీ నాయకులు కొలను వెంకటేష్ గౌడ్, రాచకొండ





కిష్టయ్య, సుంకరి యాదగిరి, కొలను సతీష్ గౌడ్, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, రుద్రారపు భిక్షం, పొన్నం లక్ష్మయ్య, కూరెళ్ల లింగస్వామి, కందాటి రమేష్ రెడ్డి, బాలగోని రాజుగౌడ్, ముద్దసాని రమణారెడ్డి, మర్రి జలెంధర్ రెడ్డి, తిరుమలయ్య, పొట్లపల్లి చిన్నస్వామి, భీమిడి చిన్న వెంకట్ రెడ్డి, బొంతల రామకృష్ణారెడ్డి, అరూరి శ్రీశైలం, బాతరాజు రవీందర్, తుమ్మల నాగరాజు రెడ్డి, వలిగొండ రామచంద్రం, పంతంగి మదనాచారి, హెచ్చు స్వామి, రత్నం నర్సింహా, మోకిడి వినయ్ కుమార్, పాల్గొన్నారు.

# క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

### విజేతలకు బహుమతులు అందజేత

చిట్యాల రూరల్, జనవరి 28, ప్రభాతవార్త :



సంక్రాంతి పండుగ సందర్భంగా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంయుక్తంగా నిర్వహించిన వివిధ క్రీడాపోటీలలో ప్రతిభ కనబర్చిన విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ సమావేశాన్ని సోమవారం రాత్రి నిర్వహించారు. ఈసమావేశానికి ఆగ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు దేశబోయిన స్వరూప నర్సింహా సీపీఎం, ఆయా విద్యార్థి, యువజన సంఘాల నాయకులతో కలిసి హాజరై విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ యువత, విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడలతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. ప్రతీ క్రీడాకారుడు క్రమశిక్షణతో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందిచుకోవాలన్నారు. క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలన్నారు. ప్రతి సంవత్సరం క్రీడలు నిర్వహిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ఆయా సంఘాల నాయకులను అభినందించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు పంది నరేష్, ఎస్ఎఫ్ఐ గ్రామశాఖ అధ్యక్షుడు అరూరి ప్రణీత్, డీవైఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు కూరాకుల బాలు, అరూరి పవన్, మండల నాయకులు గోలి సాయి కిరణ్, అంతటి ఆది, నెల్లికంటి నర్సింహా, అరూరి శ్రీను, గడ్డం నర్సిరెడ్డి, నాతి వెంకటరామయ్య, అరూరి దుర్గయ్య, సుర్కంటి మోహన్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి సంఘం కాలమానిని ఆవిష్కరణ



**చిట్యాల రూరల్, జనవరి 28, ప్రభాతవార్త :** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో మంగళవారం నిర్వహించిన కుమ్మర (శాలివాహన) సంఘం సమావేశానికి ఆసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి తాడూరు చంద్రం హాజరై మాట్లాడారు. కుమ్మరులకు బీసీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం రుణాలు అందించాలని, రాజకీయాల్లో అవకాశాలు కల్పించాలని కోరారు. అనంతరం కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కాలమానిని ఆయన ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సంఘం గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం నరేష్, ప్రధాన కార్యదర్శి ఊట్కూరు రమేష్, కోశాధికారి నీలకంఠం కిష్టయ్య, సిలివేరు సత్తయ్య, నీలకంఠం ముత్తయ్య, నీలకంఠం లింగస్వామి, చిలువేరు బాలకృష్ణ, ఊట్కూరు నరసింహ, నీలకంఠం రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

....వింజమూరి కృష్ణమాదిగ



**చింతపల్లి,జనవరి28,ప్రభాతవార్త:** ఎమ్మార్పిఎస్ మంద కృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న తలపెట్టిన ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ అమలుకై నిర్వహిస్తున్న లక్ష డప్పులు వెయ్యి గొంతుకల భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు కోడుదుట్టి లక్ష్మణ్ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మార్పిఎస్ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు వింజమూరి కృష్ణమాదిగ హాజరై మాట్లాడుతూ ఫిబ్రవరి 7న ఎబిసిడి వర్గీకరణకై మంద కృష్ణ మాదిగ తలపెట్టిన లక్ష డప్పులు వెయ్యి గొంతుకల భారీ బహిరంగ సభకు ఎమ్మార్పిఎస్ నాయకులు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు ఎర్ర జగన్,నల్లగొండ జిల్లా ప్రచార కార్యదర్శి కుర్మేటి వెంకటరమణ,జిల్లా నాయకులు మాసం పెద్దయ్య,కోడిదొడ్డి శంకర్,కంబాలపల్లి రాజు,బుషిపాక శ్రీను, నల్ల సైదులు,అడ్వకేట్ భావండ్లపల్లి చెన్నయ్య,దామర రామకృష్ణ,డొంకు శంకర్,వింజమూరు శంకర్ ,తదితరులు ఉన్నారు.




## కేటీఆర్‌కు తమ సమస్యలు చెప్పుకున్న విద్యార్థులు

నార్కట్‌పల్లి,జనవరి 28 ప్రభాతవార్త



మహాత్మాగాంధి విశ్వవిద్యాలయంలో ఉపకులపతి చర్యల కారణంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను విద్యార్ధి సంఘం నాయకులు, విద్యార్థులు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజి మంత్రి కేటీఆర్‌కు వివరించారు.మంగళవారం నల్లగొండ పర్యటనలో భాగంగా విచ్చేసిన కేటీఆర్ ఎంజియు ఎదుట ఆగిన సమయంలో ఆయనను కలుసుకుని ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఆయనతో మాట్లాడుతూ ఎంజియులో నెలకొన్న వివిధ సమస్యలపై వివరించారు. పరీక్షలు వ్రాయనీయకుండా చేస్తున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్ళి తమ సమస్యలకు పరిష్కారాం చూపేవిధంగా సహకరించాలని, తమ సమస్యలను గవర్నర్ దృష్టికి తీసుకువెళ్ళాలని కోరారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి సహకరించిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు

నార్కట్‌పల్లి,జనవరి 28 ప్రభాతవార్త



మండలంలోని కొండపాక గూడెం గ్రామంలో గత కొంత కాలంగా సింగిల్ ఫేజ్ కరెంటు కారణంగా వెలుతురు సరిగా లేక స్కూల్ కాలనీ లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం దృష్టికి గ్రామ మాజి సర్పంచ్ కొమ్మనబోయిన మల్లేష్ యాదవ్ తీసుకువెళ్ళగా ఆయన వెంటనే స్పందించి సింగిల్ ఫేజ్ బుడ్డీని మంజూరు చేయగా దానికి మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేయించారు.తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్ళగానే వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించినందుకు గాను కాలనీ వాసులు ఎమ్మెల్యే వేముల వీరేశంకు, మాజి సర్పంచ్ మల్లేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

**నార్కట్‌పల్లి, జనవరి 28 ప్రభాతవార్త** ఆపన్నులకు, బాధలో ఉన్నవారికి సదా సేవలందించే స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశంను ఆదర్శంగా తీసుకున్న పలువురు నాయకులు ఆయన పథంలోనే సేవాకార్యక్రమాలలో పాల్గొంటున్నారు.మండలంలోని ఔరవాణి గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం మృతి చెందిన ఇందిరమ్మ కమటి సభ్యులు ముప్పిడి జగాలు మతృమూర్తి ముప్పిడి లక్ష్మమ్మ, మాజి వార్డు సభ్యులు బొప్పాని రఘు నానమ్మ బొప్పాని పార్వతమ్మ (డీలర్) ల మృతి పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు నీరుడు అశోక్ రెడ్డి సూచనల మేరకు చిట్యాల మార్కెట్ రమిటి డైరెక్టర్ నీరుడు రాంరెడ్డి ఆధ్వర్యంలో నడిగోటి శేఖర్, సింగం నరసింహ, ముక్కాముల నాగరాజులు ఆర్థిక సమాయం అందించారు. కార్యక్రమంలో ముక్కాముల శంకర్, జక్కలి గణేష్, దాసోజు నరసింహ్మాచారి, సింగం పోల్ రాజ్, బొప్పని సుమన్, నరేందర్ , వారి కటుంబ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# యూరియాను బ్లాక్ లో అమ్మితే ఫర్టిలైజర్ షాపుల లైసెన్సులు రద్దు చేస్తాం

యూరియాకు కృత్రిమ కొరత సృష్టించవద్దు

అవసరమైనంత మేర యూరియా జిల్లాలో అందుబాటులో ఉంది

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**కనగల్( నల్గొండ) ప్రభాతవార్త జనవరి 28** నల్గొండ జిల్లాలో ఫర్టిలైజర్ షాపుల దుకాణాల యజమానులు యూరియాకు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె కనగల్ మండల కేంద్రంలో ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎవరైనా ఫర్టిలైజర్ దుకాణదారులు యూరియా ను బ్లాక్ లో విక్రయించినట్లయితే ఆ షాపుల లైసెన్సులను రద్దు చేస్తామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు .రైతులు సాగు చేస్తున్న భూముల వివరాల ఆధారంగా ఏ పంటకు ఎంత యూరియా అవసరమో అంతమేరకు సరఫరా చేయాలని చెప్పారు. యూరియా సరఫరా విషయంలో వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు గట్టి నిఘా ఉంచాలని, ఫర్టిలైజర్ దుకాణాలను తరచు తనిఖీ చేయాలని ఆమె ఆదేశించారు. ఫర్టిలైజర్ దుకాణదారులు వారి వద్ద ఉన్న యూరియా నిల్వలను ఎప్పటికప్పుడు ప్రదర్శించే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడైనా యూరియాకు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .ఎక్కడైనా యూరియాకు సమస్యలు ఉన్నట్లు తెలిస్తే జిల్లా వ్యవసాయ అధికారి లేదా ఆయా మండలాల వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె రైతులకు సూచించారు. నల్గొండ జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరతలేదని, అవసరమైనమేర యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కనగల్ ఫర్టిలైజర్ దుకాణంలో యూరియా నిల్వలను, సరఫరా వివరాలను కంప్యూటర్ ద్వారా ఆన్లైన్లో పరిశీలించారు.

# త్వరలో చెర్వుగట్టుకు వస్తా.. ఆలయ అభివృద్ధికి తోడ్పడతా

బ్రహ్మోత్స వాల గోడపత్రికను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి





**నార్కట్పల్లి,జనవరి 28 ప్రభాతవార్త** తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర దేవాలయానికి త్వరలోనే వచ్చి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తెలంగాణ ప్రజలను చల్లగా చూడాలని కోరుకుంటానని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.ఫిబ్రవరి 2 నుండి 9 వరకు జరుగనున్న శ్రీ స్వామి అమ్మవార్ల వార్షిక బ్రహ్మోత్స వాల గోడపత్రికను మంగళవారం ఆయన స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే ఆలయాన్ని సందర్శిస్తానని, అదే విధంగా ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని అన్నారు.రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, నియోజకవర్గ శాసన సభ్యులు వేముల వీరేశంలు గతంలోనే ఆలయ అభివృద్ధి అంశం తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు.త్వరలోనే తగిన కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు.అనంతరం ఆలయ వేద పండితులు ఆయనకు వేదాశీస్సులు అందించారు.ఆలయ బ్రహ్మోత్స వాలకు రావాలని ఆయనను ఆహ్వానించారు.అనంతరం రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఐటి మంత్రి డి.శ్రీధర్ బాబులకు కూడా ఆహ్వానపత్రికలను అందిజేసి స్వామి వారి కళ్యాణోత్స వంలో పాల్గొనాలని ఆహ్వానించారు. క్రార్యక్రమాలలో ఆలయ కార్యనిర్వహణాధికారి నవీన్, ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, సిబ్బంది ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆలయ అర్చకులు,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉశయ్య, దూదిమెట్ల సత్తయ్య, వడ్డె భూపాల్ రెడ్డి, నేతగాని కృష్ణ, గడుసు శశిధర్ రెడ్డి, జెరిపోతుల భరత్, గడ్డం పశుపతి, యానాల రాంరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మేక వెంకన్న, శంకర్ తదితర నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అమలు పరచినటువంటి పథకాల పట్ల రాష్ట్ర ప్రజలు హర్షం

కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా నాయకులు యేకుల సురేష్

*కొండ మల్లె పల్లి ప్రభాత వార్త జనవరి 28*



కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలకు సేవ చేసే దృఢ సంకల్పంతో ప్రకటించినటువంటి పథకాలను అమలుపరుస్తూ రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తూ రాష్ట్రంలో పేదరికం అరికట్టేందుకు కంకణబద్ధంగా ఉందని జనవరి 26 గణతంత్ర దినోత్స వ వేడుకల్లో అమలుపరిచినటువంటి పథకాలే నిదర్శనమని నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు యేకుల సురేష్ అన్నారు. వారు మాట్లాడుతూ పేదలందరికీ పక్కా ఇండ్లు, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు, రైతులకు రైతు భరోసాను పెంచి అమలు పరచడం వల్ల రాష్ట్రంలోని ప్రజలందరూ ఎంతో సంతోష్ష వ్యక్తం చేస్తున్నారని అన్నారు గత ప్రభుత్వాలు 10 సంవత్సరాలుగా పేదలకు రేషన్ కార్డులు కూడా సరిగా అందించలేక పోయిందని ఇల్లు లేని పేద కుటుంబా లకు ఇల్లులు కూడా సరిగా అందించలేకపోయిందని కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలందరినీ దృష్టిలో పెట్టుకొని పేదలకు ముందు వరుసలో పథకాలను అమలుపరుస్తూ పేదలలో సంతోషం చూడాలని పక్కా ఇండ్లు రైతు కూలీలకు ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు అదేవిధంగా రైతులకు రైతు భరోసాన్ని 12 వేలకు పెంచి అందిస్తుందని ఆ విధంగా రాష్ట్ర ప్రజలకు ఈ యొక్క ప్రజా ప్రభుత్వం భరోసా కల్పించిందని ఆ భరోసాతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఎంతో సంతోషంతో ఉన్నారని అన్నారు గత 10 సంవత్సరాలుగా టిఆర్ఎస్ బిజెపి పార్టీలు ప్రజలను అసలు పట్టించుకోకుండా పరిపాలన చేశాయి అన్నారు. అదేవిధంగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి పథకాలు పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పై ప్రజలు చూపిస్తున్నటువంటి అభిమానాలను టిఆర్ఎస్ బిజెపి పార్టీ నాయకులు జీవించ కోలేకపోతున్నారని అన్నారు . తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రానున్న కాలంలో ప్రతి ఒక్కరికి అన్ని పథకాలు అందే విధంగా పనిచేసి రాష్ట్రాన్నిలోని పేదరికం తరిమి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఉండే విధంగా ప్రజా పరిపాలన అందించి ప్రజలందరి ఆదరాభిమానాలుపొంది రాబోయే కాలంలో కూడా అధికారంలో ఉండి ప్రజలందరికీ సేవ చేస్తుందని అన్నారు

# మృతురాలి కుటుంబానికి శేఖర్ పరామర్శ



**కట్టంగూర్, జనవరి 28, ప్రభాతవార్త** మండల కేంద్రంలోని శ్రీ రాంనగర్ కాలనీలోని గోగు అచ్చయ్య సతీమణి గోగు పార్వతమ్మ మృతి చెందడంతో మంగళవారం జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ముక్కామల శేఖర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో మండల కాంగ్రెస్ నాయకులు, న్యాయవాది మేడి విజయ్ కుమార్, బొల్లెద్దు నరసింహ, బొల్లెద్దు లక్ష్మీనారాయణ, మేడి మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ వార్త

# విద్యార్థులు బాగా చదువుకుని సమాజంలో ఉన్నత స్థానంలో నిలవాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




**కనగల్( నల్గొండ) ప్రభాతవార్త జనవరి 28** మంగళవారం నల్గొండ జిల్లా, కనగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.జడ్పీహెచ్ఎస్ లో చేపట్టిన భవన నిర్మాణ పనులను త్వరి తగతిన పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. పాఠశాల పరిసరాలు, మరుగుదొడ్లను ఆమె తనిఖీ చేసిన అనంతరం తొమ్మిదవ తరగతి, పదవ తరగతి విద్యార్థుల తరగతి గదిలోకి వెళ్లి వారితో ముఖాముఖి మాటాడారు. విద్యార్థుల విద్యాసామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులు బాగా చదువుకొని సమాజంలో ఉన్నత స్థానంలో నిలవాలని ఆమె అన్నారు .జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని నూతన భవనం నిర్మాణంతో పాటు, కేజీబీవీ పాఠశాల నూతన భవనాన్ని సైతం పూర్తి చేయాలని, త్వరలోనే టెండర్లు పిలవడం జరుగుతుందని ఆమె తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఇటీవల వైద్య ఆరోగ్య కేంద్రానికి పంపించిన సామాగ్రిని అడిగి తెలుసుకున్నారు. తహసిల్దార్ పద్మ తదితరులు ఉన్నారు



# ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే

*దేవరకొండ, జనవరి 28, ప్రభాతవార్త:*



విదేశీ పర్యటన ముగించుకొని తిరిగి హైదరాబాద్ కు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే నేనావాత్ బాలునాయక్ హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ముఖ్యమంత్రి అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో పర్యటన ముగించుకొని స్వదేశానికి వచ్చిన సందర్భంగా రేవంత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా ముఖ్యమంత్రి తెలంగాణకు వివిధ కంపెనీలతో రికార్డ్ స్థాయిలో ఒప్పందాలు ముగించుకొని వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినట్లు మంగళవారం ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. బాలు నాయక్ తో పాటు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఉన్నారు.

# గ్రామాలలో మౌలిక వసతుల రూపకల్పనకు కృషి చేయాలి

**.జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్.**

*.నూతనకల్.. జనవరి 28 ప్రభాతవార్త.*



.గ్రామాలలో నెలకొని ఉన్న మౌలిక వసతుల రూపకల్పనకు, సమస్యల పరిష్కారానికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి, మౌలిక వసతుల రూపకల్పనకు అధికారులు సమిష్టి కృషి చేయాలని సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందేలా చూడాలన్నారు.అనంతరం మండల పరిధిలోని గుండ్ల సింగారం గ్రామంలోని కస్తూరి బా పాఠశాలను సందర్శించారు.విద్యపై జరిగిన సమీక్షలో పదవ తరగతి పరీక్షలలో 100 ఫలితాలు సాధించేలా ప్రత్యేక ప్రణాళికతో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని విద్యాధికారులకు సూచించారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి గర్భిణి స్త్రీల ఓపి సేవల హాజరు పట్టికలను పరిశీలించారు. నాణ్యమైన వైద్యాన్ని అందించే ప్రభుత్వ ఆసుపత్రికి రోగులు, గర్భిణీ స్త్రీలు ఎక్కువ శాతం వచ్చేలా జాగ్రత్త వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణుమాధవ్, మండల ప్రత్యేక అధికారి బాలు,ఎంపీడీవో సునీత, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

*ఆలేరు జనవరి 28 ప్రభాతవార్త*



మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆలేరు ట్రైనింగ్ ఎస్ ఐ విజయ, కాంగ్రెస్ యువజన నాయకులు భీమగాని సంతోష్ లు అన్నారు.మంగళవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామం లో బీమగోని సంతోష్ గౌడ్ యువసేన ఆధ్వర్యంలో స్త్రీ శక్తి స్వయం ఉపాధి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. స్త్రీ శక్తి ఉపాధి సంస్థ నుండి ప్రతి మహిళకు ఇబ్బంది కలగకుండా చిన్న తరహా పరిశ్రమాలు ఏర్పాటు చేసుకోవడం కోసం, కుట్టు మిషన్ , ఇస్తరాకుల ప్లేట్ల మిషన్, ఎంబ్రాయిడింగ్, తన సొంత డబ్బులతో అందిస్తానని తెలిపారు.మహిళలకు ఒక ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ఈ సదస్సు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి మహిళ లు ఈ అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొమ్మల గీత, గడ్డం వనిత, నీల కవిత, పంజాల సుహాసిని, మోత్కూరి భాగ్యలక్ష్మి, పావని, షేక్ సమ్రీన్, గంగారబోయిన భార్గవి మరియు భారీ ఎత్తున కుట్టు మిషిని ట్రైనింగ్ మహిళలు, వివిధ సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం

*మేళ్లచెరువు జనవరి 28 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో మంగళవారం మాస శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవకార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీగణపతిస్వామి ఆరాధన, పుణ్యాహవచనం, కంకణధారణ, స్వామివారికి, అమ్మవారికి వివిధ రకాల పుష్పములతోఅలంకరణ, ఎదుర్కోళ్ల మహోత్సవం , పట్టువస్త్రముల సమర్పణ, మాంగల్యధారణ, జిలకర బెల్లం, తలంబ్రాలు, మంగళహారతులు, పల్లకీ సేవలు, దైవనామ స్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు శాస్రోక్తంగా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ,ఓరుగంటి నర్సింహారావు,కూన్‌రెడ్డి కొండారెడ్డి,లంకెల నర్సింహారెడ్డితోపా టు ధర్మకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

*యాదగిరిగుట్ట, జనవరి 28 ప్రభాతవార్త :*







ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని జిల్లా రవాణా శాఖ అధికారి సాయి కృష్ణ అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ లో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా సడక్ సురక్ష అభియాన్ జాగ్రత్తలను పురస్కరించుకొని ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్డు నియమా నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని అన్నారు. ప్రమాదాలు ఎక్కువగా అతివేగంగా వాహనాలు నడుపుతూ అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారని, వాహనాలు నడిపే సమయంలో తమ ప్రాణాలనే కాకుండా తమపై ఆధారపడి కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకొని వాహనాలను నడుపుతూ సురక్షితంగా గమ్యస్థానం చేరుకోవాలని అన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయొద్దని, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడుపొద్దని తెలిపారు. ఆటోలలో ఓవర్ లోడ్ తో నడపవద్దని అన్నారు. విద్యార్థులతో డ్రైవింగ్ చేస్తే మీ తల్లిదండ్రులకు శిక్ష పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎం వి ఐ ఇమ్రాన్, టౌన్ సిఐ రమేష్, ట్రాఫిక్ సిఐ యలగొండ కృష్ణ ,ఏ ఎం వి ఐ ప్రణీత్ రెడ్డి, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# అప్పాలమాలతో ఆంజనేయ స్వామికి పూజలు

*హుజూర్ నగర్ రూరల్, జనవరి28 ,*



ప్రభాతవార్త : హుజూర్ నగర్ మండలం గోపాలపురం గ్రామంలో ని శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో మంగళవారం స్వామివారికి అప్పాలమాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు . ప్రాతఃకాల అర్చనల అనంతరం స్వామివారికి మాన్యుసూక్తంతో అభిషేకం, సింధూరంతో అలంకరించి నాగవల్లీ దళాలతో సహస్రనామార్చన, స్వామివారికి ప్రీతికరమైన అప్పాలమాల తో అలంకరించి అరటి పండ్లను పులిహోర దద్దోజనం ప్రసాదాలను నైవేధ్యంగా సమర్పించారు. అప్పాల మాల స్వామికి సమర్పిస్తే సకల విజయాలు, కార్యసిద్ధి ఉంటుందని అర్చకులు అలహరి నర్సింహాచార్యులు భక్తులకు వివరించారు. అనంతరం ఆరగింపు, నీరాజన మంత్రపుష్పం కావించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. గోత్రనామాలతో భక్తులకు ఆకు పూజలు , వాహన పూజలు విశేషంగా జరిగాయి. కార్యక్రమంలో మూడుంబై అన్వేష్ కుమారాచార్యులు ,ఈవో టీవి చలపతి ,భక్తులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నిందితులు రిమాండ్

*మోతె.. జనవరి 28 ప్రభాతవార్త..*



గంజాయి కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు మంగళవారం కోర్టుకు రిమాండ్ చేశారు. కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మామిల్లగూడెం టోల్ ప్లాజా వద్ద ఈనెల 27న పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు స్కూటీపై వెళ్తూ, వాహనం ఆపి అనుమానస్పదంగా సంచరిస్తుండడంతో పోలీసులు వాహనం తనిఖీ చెయ్యగా, వాహనంలో తొమ్మిది కేజీల గంజాయి దొరికిందనీ, తూర్పుగోదావరి జిల్లా ఆంధ్రప్రదేశ్ కు చెందిన బురం సాయికుమార్, కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కి చెందిన గుండి మురళీకృష్ణ, కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కి చెందిన బానోత్ ఫణి కుమార్ వీరి ముగ్గురు ఆంధ్రప్రదేశ్ లో 10 కేజీలు గంజాయి కొనుగోలు చేసి హైదరాబాదులోని దూల్ పేట లో విక్రయించేందుకు స్కూటీపై వెళ్తుండగా పోలీసుల వాహనాల తనిఖీలో పట్టుబడినట్లు డి.ఎస్.పి తెలిపారు. గంజాయి తో పాటు రెండు సెల్ ఫోన్లు, స్కూటీ స్వాధీనం చేసుకున్నామని, వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు డిఎస్పి పేర్కొన్నారు. గంజాయి నిందితులను చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై యాద వేందర్ రెడ్డి తోపాటు సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐ రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

# పోచంపల్లి మున్సిపల్ ప్రత్యేక అధికారిగా అడిషనల్ కలెక్టర్ గంగాధర్

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక పాలకవర్గం పదవి కాలం ముగియడంతో నూతన ప్రత్యేక అధికారిగా అడిషనల్ కలెక్టర్ గంగాధర్ పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ శాఖ అధికారులు అడిషనల్ కలెక్టర్ గంగాధర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి ఘనస్వాగతం పలికారు. భూధాన్‌పోచంపల్లి మున్సిపాలిటీపై అడిషనల్‌క కలెక్టర్ గంగాధర్ అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి పలు విషయాలపై చర్చించారు.

## మార్కెట్ కమిటి సిబ్బందిపై దాడి గర్హనీయం

### -ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మధుబాబుగౌడ్

*మిర్యాలగూడ, జనవరి 28 ప్రభాతవార్త*

వ్యవసాయ మార్కెట్ల ద్వారా రైతులకు నాణ్యమైన మెరుగైన సేవలందించే లక్ష్యంతో పనిచేస్తున్నమార్కెట్ కమిటి సిబ్బందిపై దాడులు చేయడం గర్హనీయమని టీఎన్జీవో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బాల్‌శెట్టి మధుబాబుగౌడ్ అన్నారు. ఈనెల 27న అచ్చంపేట మార్కెట్ యార్డ్ కార్యాలయంపై దాడిని నిరసిస్తూ మంగళవారం మిర్యాలగూడ మండలంఅవంతీపురం మార్కెట్ కమిటి కార్యాలయం ఎదుట ఉద్యోగులు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మార్కెట్‌యార్డ్‌లో రైతుల క్రయ విక్రయాల ధరల హెచ్చుతగ్గులపై మార్కెట్ కమిటికి గాని, సిబ్బందికిగాని ఎలాంటి సంబంధం ఉండదని, ఉద్యోగులు కేవలం అయా పరిస్థితులను బట్టి హెచ్చు తగ్గులను. సమీక్షించి సమన్వయం చేస్తారుతప్ప



అందులో వారికి ఎలాంటి సంబంధం లేదన్నారు. అది ఏమీ చూడకుండానే మార్కెట్ యార్డ్ కార్యాలయంపై కొంతమందిరైతులు అనాలోచితంగా, అసహనానికి గురై చైర్‌పర్సన్, కార్యదర్శి సిబ్బందిపై భౌతిక దాడులు చేయడం శోచనీయమన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్-2 కార్యదర్శి రఘుపతిరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌ను కలిసిన కమిషనర్ యూసుఫ్

*మిర్యాలగూడ, జనవరి 28 ప్రభాతవార్త*

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీల పాలక వర్గాల పదవీకాలం పూర్తి కావడంతో ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించడంతోవారి పర్యవేక్షణలో మున్సిపాలిటీలు పనిచేయనున్నాయి. నల్లగొండ జిల్లాలో 8 మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్‌కె. శ్రీనివాస్‌కు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లాల్లోని అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు, ప్రత్యేక అధికారిగాబాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ శ్రీనివాసులను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు



తెలిపారు. మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్ ప్రత్యేక అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసును కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## మహా ధర్నాకు తరలి వెళ్లిన బారాస శ్రేణులు

*త్రిపురారం.ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నల్గొండలో మంగళవారం నిర్వహిస్తున్న మహా ధర్నాకు మండలంలోని బారాస శ్రేణులు భారీగా తరలి వెళ్లాయి. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిదానాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా, పంటలకు బోనస్ చెల్లింపు తదితర రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీస్తూ రైతులకు భరోసా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి, మండల పార్టీ



మాజీ అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కామర్ల జానయ్య, ఫాక్స్ వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకన్న యాదవ్, నాగరాజు, జంగిలి శ్రీనివాస్, దస్తగిరి, యాదయ్య తదితరులున్నారు.

## నిర్దేశిత లక్ష్యలకు అనుగుణంగా పనిచేయాలి

### జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య.



*త్రిపురారం. ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీల ఆర్థిక అభివృద్ధితోపాటు, సర్వోత ముఖా భివృద్ధికి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకనుగుణంగా పనిచేయాలని జిల్లా పంచాయతీ అధికారి కొండా వెంకయ్య అన్నారు. మంగళవారం స్థానిక రైతు వేదికలో త్రిపురారం, నిడమనూరు మండలాలకు చెందినపంచాయతీ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఈ పంచాయతీ ఆపరేటర్ లతో నిర్వహించిన డివిజన్ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధమ్యాలను గుర్తించి నిర్ణీత సమయంలో నిర్దేశిత లక్ష్యాలక నుగుణంగా నూరు శాతం ఆస్తి పన్ను వసూలు తో పాటు, లైసెన్స్ ఫీజులు, పారిశుద్ధం, ఎల్ఆర్ఎస్ డి ఎస్ ఆర్ ల నిర్వహణలో పంచాయతీ కార్యదర్శులు పూర్తి పారదర్శకంగా పనిచేయాలన్నారు. ఇంటి, ఆస్తి పన్నుల వసూళ్లతో పాటు ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ పంచాయితీల ప్రధాన బాధ్యతఅన్నారు. పంచాయతీ అధికారుల స్వీయ పర్యవేక్షణలో ఆయా పన్నుల వసూళ్లల్లో డిమాండ్ కనుగుణంగా నోటీసులు జారీ చేసి ప్రస్తుత, బకాయి పన్ను లను వసూలు చేయాలన్నారు. గ్రామ పంచాయతీలలో రికార్డుల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించి, పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో అందుబాటులో ఉండి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. డిఎస్ఆర్ తో పాటు పారిశుధ్యం, తాగునీటి సరఫరా, నిర్ణి త లైసెన్స్ ఫీజులతో ఆస్తుల క్రమబద్ధీకరణ, వన నర్సరీలు, డంపింగ్ యార్డ్ ల నిర్వహణ, తడి,పొడి చెత్త సేకరణ తదితరములు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గ్రామపంచాయతీలలో ట్రాక్టర్ మరమ్మతులు ఉంటే నివేదికలు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, మండల పంచాయతీ అధికారులు నారాబత్తోజు సుధీర్ కుమార్, కేదరీనాథ్, పంచాయతీ కార్యదర్శులు కోడి రెక్క రాజేందర్, షేక్ జాఫర్, రజియా సుల్తానా, జ్యోతి, ఆజ్మత్, గజ్జెల అనిత, మందడి సతీష్ రెడ్డి, అవినాష్ ఆదాస్ శ్రీనివాస్, మంగమ్మ, మాతంగి నవీన్, రాధిక తదితరులున్నారు. అనంతరం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సన్మానం: జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా మండల కేంద్రానికి విచ్చేసిన జిల్లా పంచాయతీ అధికా రి కొండా వెంకయ్యను జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం గౌరవ అధ్యక్షులు కోడిరె క్క రాజేందర్, మండల అధ్యక్ష,కార్యదర్శులు షేక్ జాఫర్,జల్లా ఉపేందర్ ఆధ్వర్యంలో పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా కలకొండ శివ ఆధ్వర్యంలో ఈ పంచాయతీ ఆపరేటర్లు సన్మానించారు.




## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యక్తిగత సహాయకుడిగా శ్రీనివాస్‌యాదవ్

*మిర్యాలగూడ, జనవరి 28 ప్రభాతవార్త*



ఉమ్మడి నల్లగొండ- ఖమ్మం- వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న(చింతకాయల నవీన్) వ్యక్తిగత సహాయకుడిగా మిర్యాలగూడ పట్టణానికిచెందిన బొమ్మనబోయిన శ్రీనివాస్‌యాదవ్ నియమితులయ్యారు. రహదా రులు, భవనాలశాఖ నల్లగొండ జిల్లా కార్యనిర్వహక ఇంజ నీర్‌కా ర్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న అయనను వ్యక్తి గత సహాయకులుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్నను మర్యాద పూర్వంగా కలుసుకొని శాలువా, పూలమాలతో సన్మానించారు. అయన నియామకం పట్ల మిర్యాలగూడ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేశారు.

## రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేస్తున్న డిఎస్పి

*మిర్యాలగూడ, జనవరి 28. ప్రభాతవార్త :*



బైక్ రేసింగ్ లకు, రేష్ డ్రైవింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మిర్యాలగూడ డిఎస్పీ కే. రాజశేఖర్ రాజు హెచ్చరించారు. మంగళవారం మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్లోని రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో కొందరు బెట్టింగులు పెట్టి మరీ ఈదులు కూడా చౌరస్తా నుండి ఫ్లైఓవర్ మీదుగా బైక్ రేసింగ్ లకు పాల్పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని వారిపై గట్టి నిఘా ఏర్పాటు చేసి అదుపులోకి తీసుకుంటామన్నారు. మరికొందరు బైకులకు సైలెన్సర్లు మార్చి విపరీతమైన శబ్ద కాలుష్యం సృష్టిస్తున్నారని, మితిమీరిన వేగంతో ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్నారని వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. వీధి వ్యాపారులు కొందరు బైకులకు, వాహనాలకు మైకులు ఏర్పాటుచేసి పెద్ద సౌండ్ తో ప్రచారం చేయడం వలన ఇబ్బంది పడుతున్నట్లుగా ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని అలాంటి వారి పైన చర్యలు తప్పవని అన్నారు. సబ్ డివిజన్ పరిధిలో ఎవరైనా అనుమానాస్పదంగా కనపడినా, అక్రమాలకు, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన పోలీసులకు సమాచారం అందించి నేరాల కట్టడిలో ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ కె. వీరబాబు, ఎస్సైలు పి. లోకేష్, వెంకటేశ్వర్లు, సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికిసహకరిస్తాం

*రామన్నపేట, జనవరి 28 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకరిస్తాను అని ప్రముఖ వ్యాపారి గంగుల వెంకటరెడ్డి స్పష్టం చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మండలంలోని నీర్నముల గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థుల సౌకర్యార్థం వెంకట్ రెడ్డి తన తల్లిదండ్రులైన గంగుల పూలమ్మ శ్రీనివాస్ రెడ్డిల జ్ఞాపకార్థం పదివేల రూపాయలు విలువైన ప్లేట్లను గ్లాసులను పాఠశాల యాజమాన్యానికి మంగళవారం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాము కూడా ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ఒక స్థాయికి ఎదిగినట్లు గుర్తు చేసుకుంటూ ఎప్పటికీ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని ఆయన తెలిపారు



ఈ కార్యక్రమంలో నోముల శివ రాజు క్రాంతి బొల్లం రాజు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు సత్వర సేవలందించడమే మార్కెట్ కమిటీ లక్ష్యం

నేరేడుచర్ల జనవరి 28 (ప్రభాతవార్త)

రైతులకు సత్వర సేవలు అందించడమే మార్కెట్ కమిటీ లక్ష్యమని నేరేడుచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు అన్నారు ఆమె నేరేడుచర్లవ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోగల చిల్లేపల్లిలో నూతనంగా ఏర్పాటుచేసిన కంటైనర్ చెక్ పోస్టును ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ మార్కెటింగ్ యార్డులో చెక్ పోస్టుల వద్ద రైతులకు కావలసిన మౌలిక సదుపాయాలను



క ల్పిస్తున్నట్లుపేర్కొన్నారు ఈకార్యక్రమములో వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి , మార్కెట్ కమిటీ సభ్యులు మచ్చ శ్రీను, అని రెడ్డి మధుసూదన్ రెడ్డి, దండ సంజీవరెడ్డి, యలం చెర్వు బాల రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి సన్నీ సూపర్ వైజార్ఎండి సమియుద్దీన్ మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## చలితో చిట్టి రకాల వరికి తగ్గుతున్న దిగుబడి

నేరేడుచర్ల జనవరి 28 (ప్రభాతవార్త)



చలితో తక్కువకాలం వరి పంటకు తల్లి కర్రలు పిల్ల కర్రలు అధికంగా మొలవడంతో దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని నేరేడుచర్ల మండల వ్యవసాయ అధికారి జావేద్ తెలిపారు, ఆయన మంగళవారం చిట్టి రకాల వరి పంటలో తల్లి పిల్ల కర్రల సమస్యను పలు రైతులు ఆయన ఆయన దృష్టికి పెంచికల్ దిన్న రైతులు తేగా పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ పెంచికలదిన్నె గ్రామంలో చిట్టి రకాలను సాగు చేస్తున్న రైతుల పొలాలలో తల్లి కర్రలు, పిల్ల కర్రలు ఈనడం జరుగుతుందని రైతులు సమస్యను తెలిపారని ఎక్కడెక్కడ అయితే సమస్య ఉన్నదో ఆ పొలాలని పరిశీలించి నట్లు తెలిపారు, ఈ సమస్య అధికంగా 110 నుంచి 120 రోజుల పంట కాలం గల వరి పైరు సాగు చేస్తున్న రైతులకు, నవంబర్ నెలలో విత్తనం వేసుకున్న వారికి చలి కారణంగా ఈ సమస్య అధికంగా ఉన్నదని తక్కువ పంట కాలం గల వరి పైరు చలికి తట్టుకునే స్వభావం ఉండని కారణంగా తల్లి కర్రలు ఈన్నడ వల్ల ఈ సమస్య ఉత్పన్నంఅవుతుందని. సరైన పోషకాలను పిచికారి చేయడం వలన ఈ సమస్యని కొంతవరకు అధిగమించవచ్చని పేర్కొన్నారు. చలి తగ్గి ఎండ మంచిగా ఉన్నట్లయితే సమస్య త్వరితగతిన తొలగిపోయే అవకాశం ఉందని తెలిపారు, ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు ఆయన వెంట వ్యవసాయ విస్తరణ అధికారులు అన్వేష్, నిర్మల ,మోనిక రైతులు ఉన్నారు

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమానికి సిద్ధం

రావెళ్ల సీతారామయ్య

హుజూర్ నగర్ టౌన్, జనవరి 28, (ప్రభాత వార్త :

రాష్ట్రంలో ఉన్న పెన్షనర్ల సమస్యలను పరిష్కరించకుంటే ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవు తామని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ పట్టణంలోని పెన్షనర్ల కార్యాల యంలో పెన్షనర్ల పితామహుడు డిఎస్ నకార విగ్రహాన్ని ఆవిష్క రించి అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల విషయంలో ప్రభుత్వానికి, మం త్రులకు ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 40 కుర్చీలను బహుకరించిన పెన్ష నర్లు ఉషా పురుషోత్తం,ఎల్ సత్యనారాయణ లను జన్మదినం జరుపుకుంటున్న పలువురు పెన్షనర్లను, అలాగే విగ్రహ దాత రామలక్ష్మిని శాలువాలు పూల మాలలతో సత్కరించారు.ఈ కార్య క్రమంలో సూర్యాపేట జిల్లా పెన్ష నర్ల సంఘం



అధ్యక్ష కార్య దర్శులు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, బొ ల్లు రాంబాబు, నాయ కులు చెన్న సోమయ్య, పూర్ణ చంద్రా రెడ్డి, లక్ష్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, వీరారెడ్డి, చంద్రశేఖర్, ఎం ఎస్ ఎన్ రాజు, కెవిఎన్ మూర్తి అంకతి అప్పయ్య, మొయిను ద్దీన్, దేవదానం, నారప రాజు వెంకటేశ్వరరావు ధర్మూరి వెంకటే శ్వర్లు, తదితర విశ్రాంత ఉద్యో గులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నల్లగొండ రైతు ధర్నాకు తరలిన నాయకులు




హుజూర్ నగర్ టౌన్, జనవరి 28, (ప్రభాతవార్త :

టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించే మహా రైతు ధర్నా కార్యక్రమంకు హుజూర్ నగర్ నియోజకవర్గంలో నుంచి భారీ స్థాయిలో నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి గుంత కండ్ల జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మహా రైతు ధర్నాకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు కార్యకర్తలు తరలి వస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమం రైతు సంక్షేమం పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి రైతు స్పందన పెద్ద ఎత్తున ఉందన్నారు. రైతుకు అన్యాయం చేసిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయడానికి ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు, కొప్పుల సైదిరెడ్డి, జగన్ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, రామిశెట్టి రాము పాలేపల్లి నరసింహారావు, భూక్య చంద్రమౌళి, నగేష్ రాథోడ్, బాణావతి వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, గుజ్జుల నరసింహ రెడ్డి కందుల శ్రీనివాస్ రెడ్డి, కోటియా నాయక్, చిరంజీవి మహబూబ్ అలీ,జడ అంజి, జక్కుల వెంకటేష్, చికోట్ల శ్రీనివాస్ చారి, గొబ్బి రాము, వేముల అఖిల్, చామకూరి అంజి, మెరుగ సాయి,

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి. జనవరి 28 (ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చన లు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ



అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## రైతు మహా ధర్నాకు తరలి వెళ్ళిన నేరడుచర్ల బిఆర్ఎస్ నేతలు

నేరేడుచర్ల జనవరి 28 (ప్రభాతవార్త



బి ఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నల్లగొండలో మంగళవారం నిర్వహించిన రైతు మహాధర్నకు నేరేడుచర్ల నుండి భారీ స్థాయిలో బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు, మహా ధర్నాకు తరలి వెళ్ళిన వారిలో బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడుఅరి బండి సురేష్ బాబు, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెద్ద సైదులు, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, బి ఆర్ఎస్ నాయకులు గుర్రం మార్కండేయ, బొద్దుపల్లి సుందరయ్య, ఇనపాల పిచ్చిరెడ్డి, జిలకర రామస్వామి, జెట్టి వెంకన్న, ఇంజమూరి రాజేష్, పల్లె పంగు నాగరాజు, హుస్సేన్, వినాయక రావు, సైదిరెడ్డి, చిట్యాల శీను, మర్రు శ్రీనివాసరావు, శ్రీను నాయక్ ,భరత్ తదితరులు పాల్గొన్నారు

## బీటీ రోడ్డు నిర్మాణానికి 4 కోట్లు మంజూరు

గరిడేపల్లి జనవరి 28 (ప్రభాతవార్త

మండల కేంద్రమైన గరిడేపల్లి శివారులోని అబ్బిరెడ్డిగూడెం క్రాస్ రోడ్డు నుంచి సర్వారం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి నాలుగు కోట్ల 40 లక్షలు మంజూరయ్యాయి. పంచాయితీ రాజ్ పరిధిలో ఉన్న ఈ రహదారి నిర్మాణం కోసం రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎన్నిధులను మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం జరిగితే అబ్బిరెడ్డిగూడెం, సుభాష్ నగర్, లక్ష్మీపురం, సర్వారం గ్రామాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. ఈ రోడ్డు నిర్మాణంతో గరిడేపల్లి నుంచి సర్వారం లింగగిరి మీదుగా హుజూర్నగర్, మఠంపల్లి, యాతవాకిళ్ల లాంటి గ్రామాలకు వెళ్లే దూరం తగ్గుతుంది. ఎన్నో గ్రామాలకు ప్రయోజనం చేకూరే విధంగా ఈ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## క్షేత్రపాలకుడు ఆంజనేయనికి పంచామృత అభిషేకములు

హుజూర్ నగర్ రూరల్, జనవరి28, (ప్రభాతవార్త :



మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీఆదివరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలోని క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి కి మంగ ళవారం పంచామృతాలతో అభిషే కాలతో ప్రత్యేకపూజలు నిర్వ హి ంచారు. ప్రధాన ఆలయంలో ప్రాతః కాల నిత్యపూజల అనం తరం హనుమాన్ ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామి వారిని సింధూరంతో అలంకరించి పూలమాలలంకరణ,108 నాగవల్లీ దళాలతో పూజ, వడమాల, పులిహోర ప్రసాదాలతో నిత్యార్చన నైవేద్యం హారతి కార్యక్రమాలు ఆలయ అర్చకులు ముదుంబై హరీష్ కుమారాచార్యులు శాస్త్రోక్తంగా జరిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేసారు. పూజా కార్యక్రమాలల్లో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య గౌడ్ , ధర్మకర్తలు, గుండా సాయి గణేష్. బెల్లంకొండ స్వప్న. హర్షిత. హస్విక్, ఆనందం వెంకట్, సంపత్ కుమార్, వేదస్ కుమార్, రమ. లక్ష్మి. సుశీల. సుప్రియ,ఈవో ఎంపీ లక్ష్మణ్ రావు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా పై చర్యలు తీసుకోవాలంటూ వినతి

### కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ సెక్రటరీ బొద్దుల నగేష్.

*రాజాపేట, జనవరి 28 (ప్రభాతవార్త).*

రాజాపేట మండల ఎమ్మార్వో దామోదర్ ని కలిసి ఇసుక అక్రమ రవాణా అక్రమ అనుమతులపై చర్యలు తీసుకోవాలని కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ బొద్దుల నగేష్ కుమార్ మంగళవారం వినతి పత్రం అందిస్తూ కోరారు. రేణికుంట, బేగంపేట గ్రామ శివారు రెవెన్యూ వాగుపై ఇతర గ్రామాలు, అధికారుల సహకారంతో ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని ఇసుక అక్రమ రవాణా చేయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి రేణికుంట గ్రామ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భవిష్యత్తులో గ్రామంలో నిర్మాణాలకు, కనీస అవసరాలకు ఇసుక లేకుండా పోతుందని ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ బొద్దుల నగేష్ కుమార్ రాజాపేట ఎమ్మార్వో దామోదర్ కి వినతి పత్రం అందజేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న



వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నిబంధనలకు విరుద్ధంగా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ హామీ ఇచ్చారు . ఈ సందర్భంగా అక్రమంగా ఇసుక రవాణా చేయకూడదని ఎవరైనా చేస్తే వారిని అడ్డుకొని పోలీస్ కి గాని ఎమ్మార్వో సిబ్బందికి గాని తెలియపరచాలని వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ దామోదర్ తెలిపారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం

*. ఆలేరు జనవరి 28 (ప్రభాతవార్త*

సీఎం సహాయనిధి పేదలకు వరం అని కాంగ్రెస్ వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, అంగడి ఆంజనేయులు అన్నారు. మంగళవారం ఆలేరు పురపాలక సంఘం 6 వార్డు బహదూర్ పేట కు చెందిన పస్పరి సోమక్క 60000/ రూపాయల సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వైద్యం వరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు



కమ్మంపల్లి శివ కుమార్ , సీనియర్ నాయకులు కూళ్ల జహంగీర్ , పల్లె శ్రీను,పస్పరి బాల నరసయ్య, నరేందర్ రెడ్డి,వట్టిపల్లి వినయ్ , అంబటి రాజేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

*ఆలేరు జనవరి 28 (ప్రభాతవార్త*

నిరుద్యోగులు ఈనెల 30న జరిగే మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజారామ్ అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. బి పి ఓ, సాఫ్టవేర్,ఆరోగ్య సేవలు,ఈ కామర్స్, ఆర్థిక సేవా రంగాలకు, సంబంధించి 15 కంపెనీలు మేళా పాల్గొంటారని, అభ్యర్థులను ఎంపిక చేసుకుంటాయని, ఇంటర్, డిగ్రీ చదువుతున్న వారు, ఉత్తీర్ణులైన అభ్యర్థులు విద్యార్థులు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలు, ఆధార్



కార్డు , పాస్పోర్ట్ సైజ్ ఫొటోలతో ఆలేరు. ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఉదయం 10గంటల వరకు హాజరు కావాలన్నారు.ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ రవీ ందర్,సోజన్య,వెంకటేశ్వర్లు,జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*తుర్కపల్లి ,జనవరి 28 (ప్రభాతవార్త*



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1984 85 సంవత్సర 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు మంగళవారం ఔషపూర్ గ్రామంలోని ట్రాలీ రిసార్ట్స్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు .ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, లింగయ్య, రాజయ్య లను ఘనంగా సన్మానించారు. 40 సంవత్సరాల తర్వాత గుర్తుపెట్టుకుని ఉపాధ్యాయులను పిలిచి ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు అన్నారు .పూర్వ విద్యార్థులు ఒకరినొకరు పరిచయ సభ ఏర్పాటు చేసుకొని తాము చదువుకున్న నాటి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు . ఈ కార్యక్రమంలో తొలిచుక్క కుమారస్వామి పలుగుల రవీందర్ ,తడక లక్ష్మణ్, కూరెల్ల లక్ష్మీనారాయణ, కుకుటపు అశోక్, సముద్రాల నరసయ్య, పలుగుల రామ్మోహన్ ,నమిలే కేదారి, తడక నాగరాజు, పోతరాజు శంకర్ ,తొలిచుక్క వెంకట నరసయ్య ,మెరుగు పద్మ, తాడెం యశోద ,కుకుటపు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

## యాదగిరి గుట్ట వార్త

## ఆర్.బి.ఎస్.కె. ఆధ్వర్యంలో నెమిల హైస్కూల్ లో వైద్య పరీక్షలు

*రాజాపేట, జనవరి 28 (ప్రభాతవార్త*



రాజాపేట మండలం లోని నమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రాష్ట్రీయ బాల సంస్థ ఆధ్వర్యంలో వైద్యులు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థుల చెవి,ముక్కు గొంతు, కంటి, చర్మ సంబంధిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఎత్తు బరువు నమోదు చేశారు. విద్యార్థులకు తినే ఆహారంలో తీసుకోవలసిన ఆహార పదార్థాల గురించి ఎలా తీసుకోవాలో వివరించారు. వైద్య పరీక్షల్లో గుర్తించిన కొందరు విద్యార్థులను భువనగిరికి రిఫర్ చేసారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ బోడ ప్రశాంత్, డాక్టర్ కవిత, సంగీత,అనిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, రాధా రాణి,సరోజ మహిపాల్ రెడ్డి, మధుసూదన్,వీరస్వామిలు పాల్గొన్నారు.

## వాటర్ బాటిల్లు ఇస్తున్న రాంజీ నాయక్

*రాజాపేట, జనవరి 28 (ప్రభాతవార్త*



రాజాపేట మండలం మండలం పుట్టగూడెం తండాలో విద్యార్థులకు 1999 2000 సంవత్సరం 5వ, తరగతి బ్యాచ్ పేరున స్టీల్ వాటర్ బాటిల్ లను మంగళవారం దాత మూడవత్ రాంజీ నాయక్ అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ చంద్రారెడ్డి. రాజపేట ఎ ఎస్ ఐ ప్రకాష్, గ్రామ పెద్ద మనిషి లచ్చ నాయక్, ఎ ఎం సి డైరెక్టర్ విఠల్ నాయక్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ పిల్లలు మధ్యాహ్న భోజనానికి కూల్ డ్రింక్స్ కి వాడే ప్లాస్టిక్ బాటిల్ లో మంచినీళ్లు వాడుతున్నారని అలవాడితే పిల్లలకి రోగాలు వచ్చే అవకాశాలు ఉంటాయని, ఇలాంటి ప్లాస్టిక్ వాటర్ బాటిల్ తను ఒకటేసారి వాడి పడేసేయాలన్నారు. ఎ.ఎస్సై ప్రకాష్ మాట్లాడుతూ స్కూల్ విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని ఇలాంటి మంచి కార్యక్రమం చేయడం అభినందించతగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు క్రాంతి సౌందర్య, నాయకులు భూక్యా రమేష్ నాయక్ సీతారామ్ మోహన్ గణపతి హన్మంతు గణేష్ వెంకటేశ్ శ్రీకాంత్ శివ బాలు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వానికి డి. డి. ఎన్. అర్చకుల కృతజ్ఞతలు

### జిల్లా అధ్యక్షులు చలివేదుల రాజేశ్వర్ శర్మ

*రాజపేట, జనవరి 28 (ప్రభాతవార్త*

గడిచిన కొన్ని నెలల నుండి వేతనములు లేక ఇబ్బందుల గురవుతున్న అర్చకులకు రాష్ట్ర సలహాదారులు హర్కార వేణుగోపాల్ రావు , కమిషనర్ శ్రీధర్ సహకారం రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ కృషి తో బకాయి వేతనాలు విడుదల ద్వార ప్రభుత్వం అర్చకుల కుటుంబాలలో సంతోషాన్ని నింపిందని తెలంగాణ వ్యాప్తంగా ఉన్న సుమారు 6, 748 అర్చక కుటుంబాలలో ఆనందం వెల్లివిరిసిందని జిల్లా సంఘం అధ్యక్షులు చలివేదుల



రాజేశ్వర్ శర్మ, ప్రధాన కార్యదర్శి చందోజు శివకుమార్ లు సంయుక్త ప్రకటన ద్వార తెలంగాణ ప్రభుత్వానికి కమిషర్ కి,రాష్ట్ర గౌరవ సలహాదారులు హార్కర వేణుగోపాల్ లకి, డిడియన్ రాష్ట్ర సంఘం అధ్యక్షులు వాసుదేవ శర్మ కి రాష్ట్ర కార్యావర్గానికి మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు.

# బహిరంగ వేలంకు దరఖాస్తు చేసుకోవాలి

### - వేణుగోపాల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో కొబ్బరికాయలు, తైబజార్ల ఏర్పాటు వేలం- ఈవో

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 28 (ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని ఫణిగిరిగట్టు శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 11 నుంచి 15 వరకు నిర్వహించే సందర్భంలో గట్టు వద్ద కొబ్బరికాయలు, తైబజార్ల ఏర్పాటుకు ముందస్తుగా నిర్ణీత డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని ఈవో గుజ్జుల కొండారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 30న గురువారం ఉదయం 11 గం.లకు పట్టణంలోని వేణుగోపాలస్వామి దేవాలయంలో జిల్లా దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో వేలం నిర్వహించడం జరుగుతుందని, కొబ్బరికాయలు అమ్ముకునేందుకు, తైబజార్ నిర్వహణకు రూ.20 వేల డిపాజిట్‌తో ఆసక్తి గల వ్యాపారులు వేలంపాటలో పాల్గొనాలని ఆయన తెలిపారు. ఇతర వివరాలకు దేవస్థానం పనివేళల్లో కార్యాలయంలో సంప్రదించాలని లేదా సెల్: 9848442135 నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టి బొమ్మ దగ్ధం

*..నూతనకల్.. జనవరి 28 (ప్రభాతవార్త)..*

రాష్ట్ర యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశానుసారం,మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, ప్రజా యుద్ధనౌక గద్దర్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో బండి సంజయ్ దిష్టి బొమ్మ ను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ దేశప్రధానిగా విశిష్ట సేవలు అందించి,గరీబ్ హటావో నినాదంతో పేద ప్రజలకు సేవలు చేసిన ఇందిరాగాంధీ పై, తన ఆట పాట, సాహిత్యం ద్వారా ప్రజలను చైతన్య పరచిన ఉద్యమ దీపిక గద్దర్ పై బండి సంజయ్ మతిస్థిమితం లేకుండా మట్లాడటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ చురకంటి చంద్రారెడ్డి,మాజీ



ఎంపీటీసీ బండపల్లి సాగర్,మాజీ సర్పంచ్ గాజుల వెంకటయ్య,మండల కాంగ్రెస్ నాయకులు బాణాల మల్లారెడ్డి,బద్దం వెంకటరెడ్డి,వెంపల్లి కోటిరెడ్డి, లావుడ్యా శ్రీధర్ నాయక్, మిర్యాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కాస శంకర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొల్క సైదులు యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకులు మూడ్ మోహన్ నాయక్, సానబోయిన శంకర్,బండపల్లి మహేష్,బుల్లేష్,బండపల్లి సంపత్, సమ్మెటి వెంకట్, సతీష్,కలిమ్,మస్కాపురం ప్రవీణ్, ఎన్ ఎస్ యు ఐ మండల కోఆర్డినేటర్ మరికంటి అశోక్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ బలోపేతానికి కృషి

*బీబీనగర్ జనవరి 28, (ప్రభాతవార్త):*

ఎస్ఎఫ్ఐ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని నూతన ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన బండారు భగత్ లోక దాసు పవన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతల శివ జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి అమరవీరుల నాయకుల ఆశయాలతో ముందుకు వెళ్తామని అన్నారు. మండలంలో నెలకొని ఉన్న సమస్యల



పరిష్కారం కోసం పోరాటం చేస్తామని అన్నారు. ఉపాధ్యక్షులు చక్రి, శ్రీనివాస్ సహాయ కార్యదర్శులుగా మణికంఠ, విశాల్ కమిటీ సభ్యులు యశ్వంత్, నవీన్, వంశీ, ప్రణయ్, రాజు, గౌతం ఎన్నికయ్యారు.

## దుశర్ల సత్యనారాయణకు ఘన సన్మానం

*మోతె.. జనవరి 28 (ప్రభాతవార్త)*

...జాతీయ జలసాధన సమితి అధ్యక్షుడు పర్యావరణవేత్త దుశర్ల సత్యనారాయణ ను హైదరాబాదులోని చిలుకూరులో మంగళవారం ఘనంగా సన్మానించారు .ఈ మేరకు హైదరాబాదులోని చిలుకూరు వద్ద ఎక్స్ పీరియం పార్క్ ప్రారంభోత్సవ సందర్భంగా ఆయనను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఆయన గణతంత్ర దినోత్సవ సందర్భంగా గవర్నర్ , ముఖ్యమంత్రి చేతుల మీదుగా పర్యావరణ వేత్తగా అవార్డు అందుకున్నారు .ఆయన తన స్వగ్రామమైన మోతె మండల పరిధిలోని రాఘవపురం లో తనకున్న 70 ఎకరాల భూమిని



మానవ అడవి గా సృష్టించాడు. ఆయన సన్మానం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు

## ఎలాంటి సంబంధం లేకుండా నాపై అక్రమ కేసు

*తిరుమలగిరి జనవరి 28 (ప్రభాతవార్త).*



ఎలాంటి సంబంధం లేకుండా నాపై అక్రమ కేసు నమోదు చేసి దుర్భాషలాడి దానా విధాలుగా ఇబ్బందులకు గురి చేశారని సిద్దిపేట జిల్లా వద్దేపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ ఆరోపించారు మంగళవారం నాడు తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో మా తమ్ముడు పిడిఎస్ బియ్యం వ్యాపారం చేసేవాడని అతని ద్వారా గతంలో పనిచేసిన ఎస్ఐ నాలుగు లక్షల 40000 రూపాయలు డిమాండ్ చేసి వసూలు చేశారని అతను ట్రాన్స్ఫర్ అయి వెళ్లిన తర్వాత ఇప్పుడు పనిచేస్తున్న ఎస్ఐ సురేష్ మా తమ్మునికి ఫోన్ చేసి రమ్మని నువ్వు గతంలో పిడిఎఫ్ బియ్యం వ్యాపారం చేసేవాడు అని నీపై కేసు నమోదు అయిందని వారు చెప్పారు దీంతో తమ్ముడు ఎస్సై సురేష్ తో మాట్లాడి డబ్బులు ఇస్తానని ఒప్పందం కూర్చుని 3 లక్షల రూపాయలు ఇస్తానని అన్నానని ఈయన తెలిపారు ఇది ఇలా ఉండగా డిసెంబర్ 13న నాకు ఫోన్ చేసి అర్జెంటుగా రావాలని చెప్పడంతో వచ్చి మా తమ్ముని ద్వారా ఇతనికి 3 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు నాకు ఎలాంటి సంబంధం లేకున్నా నాపై తి41 కేసు నమోదు చేస్తానని చెప్పి భయభ్రాంతులకు గురి చేసాడని ఆయన తెలిపారు ఈ క్రమంలో మూడు లక్షలు డిమాండ్ చేయగా లక్షల 40 వేల రూపాయలు ఇస్తానని ఒప్పందం కూర్చున్నారు ఇదే క్రమంలో తొర్రూర్ రోడ్ లో గల పెట్రోల్ బంక్ లో 30 వేల రూపాయలు ఫోన్ పే ద్వారా ఇచ్చానని ఆ తర్వాత మంగళవారం నాడు 70000 ఇచ్చానని ఆయన తెలిపారు విధి లేని పరిస్థితిలో ఏసీబీ అధికారులను ఆశ్రయించవలసిన పరిస్థితి వచ్చిందని ఆయన విలేకరులకు తెలిపాడు.

## సాగునీటి ఉద్యమానికి అలసట లేదు

*రాజపేట, జనవరి 28 (ప్రభాతవార్త)*

రాజపేట మండలానికి సాగునీరు వచ్చేవరకు విశ్రమించేది లేదని, గొలుసు కట్టు చెరువులన్నీ కాళేశ్వరం 15వ, ప్యాకేజీ తో నిండినప్పుడే రాజపేట మండల రైతు జేఏసీకి విశ్రాంతి అని మండల కన్వీనర్ ఎర్రగోకుల జశ్వంత్ తెలిపారు. మంగళవారం రాజాపేట లో రాజపేట మండల రైతు జెసి ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నిలబెట్టుకోవాలన్నారు. నల్లగొండ సభకు బయలుదేరిన రాజపేట టిఆర్ఎస్ : రాజపేట మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో నల్లగొండలో జరిగిన సభకు బయలుదేరారు. మంగళవారం మొదటగా రాజపేటలో



ప్రదర్శన నిర్వహించిన సందర్భంగా సట్టు తిరుమలేశ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులపై ప్రేమ లేదన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల ఉపేందర్, మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, మాజీ జిల్లా ప్రజా ప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, రాములు నాయక్, లక్ష్మణ్ నాయక్, సంధిల వెంకటేశం, చింతల రాజు, మరల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ

*రాజపేట, జనవరి 28 (ప్రభాతవార్త)*

ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కళ్యాణ లక్ష్మీ చెక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు. మంగళవారం వివరాలు చెబుతూ ఈ సందర్భంగా రాజాపేట మండలం రేణికుంట గ్రామానికి చెందిన పాండవుల ప్రియాంక, రావుల అనుష, రేగొండ కమలమ్మ, కొన్నాల యాదవ రెడ్డి ,నలుగురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాజపేట ఎమ్మార్వో దామోదర్, ఆర్ ఐ రమేష్, రేణికుంట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నాగేష్ కుమార్, రంగ ఆంజనేయులు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేసినట్లు చెప్పారు.







## పాల్వాయి విశ్వనాథం మృతి బాధాకరం

**శీలం సైదులు యాదవ్**

*మోతె.. జనవరి 28 (ప్రభాతవార్త)*



..మండలంలోని నరసింహపురం గ్రామానికి చెందిన విశ్వనాథం మృతి బాధాకరమని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్ అన్నారు. మం గళవారం విశ్వనాథం పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పిం చార ు.అనంతరం వారి కుమారులు పాల్వాయి నాగేశ్వరరావు ,సోమేశ్వరరావు లను పరామర్శించి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాం ుభూతి తెలిపారు. పాల్వాయి విశ్వనాథం ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట మాజీ జెడ్పిటిసి శీలం ఉమా , దేవాలయ కమిటీ ధర్మకర్త కొండ లక్ష్మయ్య ,మాజీ సర్పంచ్ వాంకుడోత్ చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ మిడతనపల్లి జానమ్మ, పరశురాములు ,బీరెల్లి శ్రీనివాస్ రెడ్డి, రామారావు ,సత్యం శ్రీరాములు, నరేష్ ,వెంకటేష్ ,కర్ణ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో గ్రాండ్ టెస్ట్

*మోతె.. జనవరి 28 (ప్రభాతవార్త).*



.కోదాడ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల 10 తరగతి విద్యార్థులకు ఈనెల 30వ తారీఖున కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో గ్రాండ్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు కోదాడ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు రఘు పడిశాల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోతె, కోదాడ, అనంతగిరి ,మునగాల ,నడిగూడెం మండలాల లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10 వ తరగతి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ గ్రాండ్ టెస్ట్ మల్టీపుల్ ఛాయిస్ విధానంలో 90 మార్కులతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ గ్రాండ్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి మొదటి బహుమతి రూ. 5016 లు, రెండవ బహుమతి రూ.3016 లు, మూడవ బహుమతి రూ.2016 లు అందజేయనున్నట్లు తెలిపారు.

## గీతా పనివారల జిల్లా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

*..నూతనకల్.. జనవరి 28 (ప్రభాతవార్త).*



.గీతా పనివారల జిల్లా సంఘం నూతన క్యాలెండర్ ను మంగళవారం మండల కేంద్రంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీతా కార్మికుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను త్వరలోనే తప్పకుండా నెరవేరుస్తుందని గీతా కార్మికులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గీతా పని వారల జిల్లా సంఘం అధ్యక్షుడు తొట్ల ప్రభాకర్ గౌడ్, సొసైటీ అధ్యక్షుడు బూడిద మల్లయ్య గౌడ్, నాయకులు బండపల్లి సాగర్, మద్దెల రామ్మూర్తి, మొగుళ్ల వెంకన్న, బండపల్లి మహేష్, గణేష్ ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరా, గద్దర్‌లపై బండి వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకోవాలి



పెద్దగోని మౌనిక

చౌటుప్పల్, జనవరి 29 ప్రభాతవార్త

స్వర్గీయ భారత ప్రధాని ఇందిరాగాంధీ, తెలంగాణ గాయకుడు గద్దర్ కు పద్మశ్రీ పురస్కార అంశంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకోవాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ బండి సంజయ్ తన స్థాయికి మించి మాట్లాడుతున్నాడని, ప్రజా యుద్ధ నౌక గద్దర్ తెలంగాణ రాష్ట్ర ఉద్యమాల్లో మెరుపులా క్రియాశీలకంగా కవులు, కళాకారులు, యువజనులను, కుల సంఘాలను, ఉద్యోగ సంఘాలను సంఘటితం చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. అలాంటి వ్యక్తిపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడం తెలంగాణ సమాజాన్ని అవమానించడమేనన్నారు. భే షరతుగా బండి క్షమాపణలు చెప్పి అనుచిత వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో యువత ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందన్నారు.

## మందకృష్ణ మాదిగ చిత్ర పటానాకి పాలాభిషేకం

చౌటుప్పల్, జనవరి 29 ప్రభాతవాం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సామాజిక ఉద్యమాల సృష్టికర్త మందకృష్ణ మాదిగకు ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ అవార్డు రావడం యావత్ మాదిగ జాతికి దక్కిన గౌరవమని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి అన్నారు. మందకృష్ణకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం స్థానిక ఆర్టీసి బస్టాండ్ ముందు ఆయన చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ ట్రస్టు చైర్మన్ బోయ రామచంద్రం, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బద్రి లింగయ్య, చింతల సాయిలు, కట్టెల లింగస్వామి, బొద్దు శ్రావణ్‌కుమార్, చీమకుర్తి శ్రీనివాస్, ఎర్ర శంకర్, బోదుల యాదగిరి, ఎర్ర శ్రీధర్, ఎర్ర బన్నీ, కదుపు మధు, గణేష్ తదితరులున్నారు.



## ఆత్మస్థైర్యం కోసం కరాటే దోహదం

ఎసిపి మధుసూదన్‌రెడ్డి

చౌటుప్పల్, జనవరి 29 ప్రభాతవార్త

ఆత్మస్థైర్యం కోసం కరాటే ఎంతగానో దోహదపడుతుందని, విద్యార్థి దశ నుంచే అలవాటు చేసుకోవాలని చౌటుప్పల్ ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఈ నెల 25, 26 తేదీల్లో బెంగుళూరులో రోటరీ క్లబ్ మల్లేశంలో జరిగిన తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీల్లో చౌటుప్పల్‌కు చెందిన సాయి తైక్వాండో స్పోర్ట్స్ క్లబ్ నుంచి 16 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపర్చి ఛాంపియన్ షిప్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. కాగా మంంగళవారం చౌటుప్పల్ ఎసిపి కార్యాలయంలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐ మన్మధకుమార్, కోచ్ నందగిరి శివసాయి, రూపికేష్, హేమంత్, మంత్స్యగిరి, ప్రవీణ్; మల్లేశం, రాజేష్ తదితరులున్నారు.



## నాయి బ్రాహ్మణుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేయాలి బీబీనగర్

జనవరి 28, ప్రభాతవార్త

నాయిబ్రాహ్మణుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేయాలని నాయిబ్రాహ్మణుల సేవ సంఘం మండల అధ్యక్షులు వన్నాల రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం బీబీనగర్ మండల కేంద్రంలోని శ్రీ రామచంద్ర ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన నాయిబ్రాహ్మణుల సంఘం మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల్లో నాయిబ్రాహ్మణులకు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన కోరారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన నాయిబ్రాహ్మణుల కుటుంబాలకు ప్రధాన కార్యదర్శి ఊటికొండ రాజు సహకారంతో ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు తాటిపాముల ప్రసాద్, మండల కోశాధికారి కడారి జగదీష్, వన్నల బాలనర్సింహ, శ్రీరాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయ అభివృద్ధికి రూ25 లక్షలు మంజూరు

## లింగమంతుల జాతరకు మంత్రిని ఆహ్వానించిన పాలకవర్గ కమిటీ

హుజూర్ నగర్ రూరల్, జనవరి 28,

ప్రభాతవార్త: హుజూర్ నగర్ మండలం అమరవరం గ్రామంలోని లింగమంతుల గట్టు దేవాలయ అభివృద్ధికి భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ ల మంత్రి నలమాద ఉత్తమకుమార్ రెడ్డి డీఎంఎఫ్టీ నిధులు నుంచి రూ25 లక్షలు మంజూరు చేసినట్లు గట్టు జాతర చైర్మన్ మద్దుల కృష్ణ, వైస్ చైర్మన్ పిన్నబోయిన రమేష్ , కలకుంట్ల నాగరాజులు తెలిపారు. మంగళవారం హైదరాబాదులోని ఉత్తమ్ నివాసంలో ఆయనను కలిసి ఫిబ్రవరి 17న జరగనున్న లింగమంతుల స్వామి జాతరకు హాజరు కావాలని పాలకవర్గ కమిటీ సభ్యులు ఆహ్వానించినట్లు వారు తెలిపారు . లింగమంతుల, గంగమ్మ, చౌడమ్మ , యలమంచలమ్మ, ఏడెర్ల ముత్యాలమ్మ దేవాలయాల అభివృద్ధి కి నిధులు కేటాయించినందుకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపినట్లు వారు చెప్పారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్నాటి వీరనాగిరెడ్డి, మాజీ సర్పంచ్ ఉస్తేల గురవారెడ్డి, అన్నెం శౌరిరెడ్డి ,పి ఎసిఎస్ వైస్ చైర్మన్ ఉస్తేల శ్రీనివాస్ రెడ్డి, ఉస్తేల సైదిరెడ్డి, అన్నెం కృష్ణారెడ్డి, ఇమ్మనీయేలు బాబు, కాకునూరి నర్సిరెడ్డి , చొప్పర శ్రీను ,రజాక్ , సైదా, ఇంద్రరావు ,బాలకృష్ణ , వీరారెడ్డి ,వెంకటరెడ్డి, యాదవ సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .



## మద్యం సేవించి లారీ నడిపిన డ్రైవర్‌పై కేసు నమోదు

చౌటుప్పల్, జనవరి 29 ప్రభాతవార్త

మద్యం మత్తులో లారీ నడిపి ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ యాదయ్యను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మధకుమార్ తెలిపారు. రోడ్డు వెంట ఉన్న సిసి టీవీలను సేకరించి పోలీస్ స్టేషన్ ముందు డ్రైవర్‌ను ఆల్కహాల్ పరీక్ష నిర్వహించి రక్త నమూనాలను ఆస్పత్రికి పంపించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు ధర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## ఆర్గానిక్ డి ఏ పి పేరుతో రైతును మోసం చేసిన వ్యక్తి పై కేసు నమోదు

ఎస్ ఐ నాగారం జనవరి 28 ప్రభాతవార్త



ఆర్గానిక్ డి ఏ పి అని చెప్పి సి ఎం ఎస్ ఇచ్చి రైతును మోసం చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఐలయ్య తెలిపారు. మండల పరిధిలోని పస్తాల గ్రామానికి చెందిన రైతు తడమల్ల పుష్పరాజ్ పొలానికి ఆర్గానిక్ డి ఏ పి వేయాలని నిర్ణయించుకున్నారు. అదే సమయంలో అడ్డగూడూరు మండలానికి చెందిన దప్పు పూర్ణ అను వ్యక్తి ఆర్గానిక్ డి ఏ పి నేను మా ప్రైవేట్ కంపెనీ నుండి తెచ్చి ఇస్తానని చెప్పి డి ఏ పి కి బదులు సి ఎం ఎస్ ఇచ్చి రైతును మోసం చేయాలి అనుకోగా రైతు గమనించి పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు అని అన్నారు. రైతులను మోసం చేయాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం రైతు ఇంట్లో ఉన్న సీ ఎం ఎస్ బస్తాలను సీజ్ చేశారు.

## డిటిఎఫ్ క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ

రాజాపేట, జనవరి 28 ప్రభాతవార్త

డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ (డి టి ఎఫ్) నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ మంగళవారం రోజున రాజపేట మండల వనరుల కేంద్రం లో ఎంఈఓ చందా రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ స్టేట్ కౌన్సిలర్ కట్ట ఎలేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తూ, సిపిఎస్ రద్దు చేయాలని డి. టి. ఎఫ్. పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు జిల్లా ప్రభాకర్ రాజపేట మండల డిటిఎఫ్ అధ్యక్షుడు కొత్తోజు నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు. క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ చేసిన సందర్భంగా ఎంఈఓ చందా రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## పేదింటి బిడ్డకు వాసవి ఆర్థిక సహాయం

నేరేడుచర్ల జనవరి 28 ప్రభాతవార్త

నేరేడుచర్ల కు చెందిన నిరుపేద కుటుంబానికి చెంది నకందిబండ షబీనా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆమె కూతురు కందిబండ సాన్విత ఉజ్వల భవిష్యత్తు కోసం స్థానిక వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు, సాన్విత భవిష్యత్తు అవసరాల వినియోగం కోసం స్థానిక పోస్ట్ ఆఫీస్ లో సుకన్య సమృద్ధి యోజన పథకంలో డిపాజిట్ చేసి పాస్ పుస్తకాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, డిస్టిక్ పి ఆర్ ఓ గరిణె అరుణకుమారి, డిస్ట్రిక్ట్ ఆరోగ్య శిబిరాల ఇంచార్జ్ రాచకొండ శ్రీనివాసరావు, డిస్ట్రిక్ట్ అమ్మకు గౌరవం ఇంచార్జ్ కందిబండ శ్రీనివాసరావు, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీనరసింహారావు ,వాసవి క్లబ్ అధ్యక్షుడు ఈగ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అయిత సుమంత్, వనిత క్లబ్ అధ్యక్షురాలు చెరుకు కవిత, మాజీ అధ్యక్షులు గొళ్ల సుధాకర్, పాల్వాయి కృష్ణమూర్తి, ఊటుకూరి నటరాజ్, గుండా సత్యనారాయణ, మాశెట్టి సైదయ్య, గజ్జల కోటేశ్వరరావు, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, జూలూరు అశోక్, గరిణె లక్ష్మీనారాయణ ప్రసాద్, కందిబండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## యూత్ కాంగ్రెస్ కార్యవర్గం ఎన్నిక

*నడిగూడెం, జనవరి 28, ప్రభాతవార్త*



మండలం లోని కాగిత రామ చంద్రపురం యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీని మంగళవారం నిర్వహించిన యూత్ కాంగ్రెస్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండు మహేందర్ గౌడ్ తెలిపారు. అధ్యక్షుడిగా అలుగుబెల్లి మాధవరెడ్డి, ఉపాధ్యక్షుడిగా జంగిలి వీరబాబు,,ప్రధాన కార్యదర్శిగా పప్పుల రాజకుమార్ లను కార్యక్రమంలో ముదిరెడ్డి నలిని వెంకటరెడ్డి, అలుగువెల్లి గురువారెడ్డి, నాగిరెడ్డి లింగారెడ్డి, పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని మహేందర్ గౌడ్ సూచించారు. యూత్ కాంగ్రెస్ గ్రామాల్లో బలోపేతం చేయాలన్నారు.

## కాంగ్రెస్ నాయకుల సంతాపం

*నడిగూడెం, జనవరి 28, ప్రభాతవార్త*



మండల పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నేలమర్రి ప్రసాద్ (67) మృతి పార్టీకి తీరని నష్టమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు మంగళవారం గుండెపోటుతో మృతి చెందిన ప్రసాద్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు పార్టీకి చేసిన సేవలను కొనియాడి వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలిపారు . మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరు వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు వల్లపు రెడ్డి సురేందర్ రెడ్డి, వెంకటరెడ్డి, కిన్నెర నాగయ్య, ఆంజనేయులు సంతాపం తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు ఎమ్మార్పీఎస్ నాయకులు ఏపూరి రాజు మోషే శ్రీకాంత్ శ్రీరామ్ శ్యామ్ విజయ్ దినేష్ సందీప్ సామదు సతీషు నాగరాజు గోపి సైదయ్య తదితరులు నివాళులర్పించారు.

## అనంతగిరిలో ఉచిత పశువైద్య శిబిరం

*అనంతగిరి జనవరి 28 ప్రభాత వార్త:*



మండల కేంద్రంలో పశు వైద్య,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ పశువైద్య శిబిరంలో 92 బస్సులకు గర్భస వ్యాధులు పెట్టిస్తే చేసి మందులు పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు, అసిస్టెంట్ డైరెక్టర్ డా. పెంటయ్య,కోదాడ డా.మధు,డా.సురేంద్ర,, వైద్య సిబ్బందిహుస్సేన్, జయమ్మ, ప్రదీప్, రవీందర్, గోపాలరావు, నరేందర్ పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యంపై ఉపాధ్యాయుల ఫోకస్

*ములుగు, జనవరి 28, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. పాఠశాలకు గైర్హాజరైన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ఎందుకు పాఠశాలలకు రాలేదు తెలుసుకుంటున్న క్రమంలో మంగళవారం ముదురుకున్న రష్మిత అనే అమ్మాయికి కడుపునొప్పితో బాధపడుతుండగా ఉపాధ్యాయులు ఆమెను స్థానికంగా ఉన్న పల్లె దవఖానకు తీసుకెళ్లి ఏఎన్ఎం స్వర్ణలతతో వైద్య పరీక్షలు చేయించి మాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు ఆశా వర్కర్లు ఉన్నారు.

## బండి సంజయ్ తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలి

....చింతకుంట్ల రాకేష్



**చింతపల్లి,జనవరి28,ప్రభాతవార్త:** పద్మ అవార్డుల ఎంపిక విషయంలో తెలంగాణ ప్రజా గొంతుక గద్దర్‌పైన కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను దేవరకొండ నియోజకవర్గం యువ జన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రాకేష్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు సాధనకై గద్దర్ తన పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగిస్తూ , ప్రజా గొంతుకగా తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారన్న విషయం మర్చిపోయిన బండి సంజయ్ గద్దర్‌ను కించపరుస్తూ మాట్లాడటం సరైందికాదని ,యావత్ సమాజం మండిపడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంలో విఫలమైన బిజెపి మంత్రులు పద్మ అవార్డుల విషయంలోనూ మొండి చేయి చూపిందన్నారు. గద్దర్‌పైన చేసిన అనుచిత వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పి బండి సంజయ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని రాకేష్ డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే బాలు నాయక్ చొరవతో సబ్సిడీపై రైతులకు స్ప్రింక్లర్ పైపులు అందజేత

*దేవరకొండ, జనవరి 28, ప్రభాతవార్త:*



గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఆగిపోయిన సబ్సిడీ వ్యవసాయ యంత్రాల పంపిణీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పై ప్రత్యేక దృష్టి పెట్టి మళ్లీ ప్రారంభించారు. యాసంగి పంట కాలం రావడంతో మంగళవారం మండలంలోని మైనంపల్లి గ్రామానికి చెందిన రైతులకు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ చొరవతో సబ్సిడీపై స్ప్రింక్లర్ పైపులను మాజీ ఎంపిటిసి కోర్ర గౌతమి రామ్ సింగ్ నాయక్, మాజీ సర్పంచ్ పాండు నాయక్, సీత్య నాయక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మకట్ లాల్, శ్రీను, శ్రీకాంత్, ప్రశాంత్, మంగు, రాజేష్, లాలయ్య, మల్లేష్, బద్దు, సేవ్య, తిరుపతి, రాంజీ, శ్రీను, కిషన్ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

*నడిగూడెం, జనవరి 28, ప్రభాతవార్త*



మండలంలోని కాగిత రామచంద్రపురం గ్రామానికి చెందిన బాణాల శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. చికిత్స నిమిత్తం కాగిత రామచంద్రపురం సింగిల్ విండో చైర్మన్ గోసుల రాజేష్ మంగళవారం గాయపడ్డ వ్యక్తికి ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. త్వరగా కోలుకోవాలని అన్నారు.

## ఈనెల 30న రామప్ప హుండీ లెక్కింపు

*ములుగు, జనవరి 28, ప్రభాతవార్త :*

ప్రపంచ ప్రఖ్యాతిగాంచి యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం హుండీ లెక్కింపు ఈనెల 30న నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో బిల్లా శ్రీనివాస్ తెలిపారు. ఆలయ ఇన్స్పెక్టర్ పూజారులు మండల అధికారుల సమక్షంలో నిర్వహించే ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రైతు దీక్ష కార్యక్రమానికి తరలిన మండల నాయకులు

*నార్కట్‌పల్లి, జనవరి 28 ప్రభాతవార్త*



నల్గొండ జిల్లా పట్టణ కేంద్రం లోని క్లాక్ టవర్ సెంటర్ లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన మోసానికి వ్యతిరేకంగా రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు దీక్ష కార్యక్రమం లో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు హాజరుకానున్న కార్యక్రమానికి మండల నాయకులు పెద్దఎత్తున తరలి వెళ్ళారు. మాజీ గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మాజీ ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో నాయకులు కార్యక్రమానికి తరలి వెళ్ళారు. కార్యక్రమంలో మండల నాయకులు చిరుమర్తి యాదయ్య, చెర్వుగట్టు మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ, రాజిరెడ్డి, కమ్మంపాటి వెంకటయ్య, బండమీది లింగస్వామి తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలి

*కొండ మల్లె పల్లి ప్రభాత వార్త జనవరి 28*



జనవరి 28న నల్గొండ, క్లాక్ టవర్ సెంటర్‌లో బీఆర్ఎస్ రైతు మహాధర్నా... చలో నల్గొండ కార్యక్రమానికి బయలు దేరిన బీఆర్ఎస్ కొండమల్లేపల్లి మండల శ్రేణులు ఈకార్యక్రమంలో మాజీ రైతుబంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రమావత్ దస్రునాయక్, యూత్ అధ్యక్షులు రమావత్ తులసిరామ్,మాజీ సర్పంచ్ యాదయ్య, పెద్దిశెట్టి సత్యం, నరేందర్, శేఖర్, వెంకటేష్, రావుల సత్యనారాయణ, కృష్ణయ్య, శంకర్ నాయక్, వెంకటేష్, భీమా, యాదయ్య, బాలు, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాన్ని సందర్శించిన ఒరిస్సా సహకార సంఘం అధ్యక్షులు

*చొప్పదండి ప్రభాతవార్త*

చొప్పదండిప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ను ఒరిస్సా రాష్ట్రానికి



చెందిన సహకార సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు పాలకవర్గ సభ్యులు 35 మంది సందర్శించారు. ఎన్ఐఆర్డీతరపున చొప్పదండి సహకార సంఘాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి సంఘం గత పది సంవత్సరాల నుంచి సాధించిన అభివృద్ధిని వారికి వివరించారు. సొసైటీ పంట రుణాలు మరియు దీర్ఘకాలిక రుణాలలో 100 శాతము వసూలు చేస్తున్నామని తెలిపారు. దీనికి గాను జిల్లా సహకార బ్యాంక్ నుండి 50,000/ ప్రోత్సాహకం కూడా అందుకుంటున్నామని తెలిపారు. సొసైటీ ద్వారా రైతులకు సిబ్బంది ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించమని చెప్పారు. అలాగే సొసైటీ ద్వారా రైతులకు ఎరువులు పురుగు మందులు తక్కువ ధరకే ఇస్తున్నామని, సభ్యులకు 10 శాతము డివిడెండ్ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ కల్లెం తిరుపతి రెడ్డి, విజయ్ శంకర్ గారు పాల్గొన్నారు

# మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం

## మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం

## ఫార్మసిస్టు పై చర్యలకు ఆదేశం.

## ఉద్యోగులు తప్పక హెల్మెట్ ధరించాలి

## కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్





*మద్దిరాల/ జనవరి28 :తర్వాత వార్త :*

మండల గ్రామస్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మంగళవారం మధిరాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల అధికారులతో సమావేశం నిర్వహించారు రాబోయే ఎండాకాలంలో త్రాగునీటి సమస్య రాకుండా ముందుగా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ ద్వారా గ్రామాలకు సరపర అయ్యేవిధంగా చూడాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు పంచాయతీ సెక్రెటరీలకు ఆదేశించారు గ్రామాలలోని వాటర్ ట్యాంకులకు పైపులైన్లకు రిపేర్లు ఉన్న ఎడల నివేదిక అందించాలని తెలిపారు అంగన్వాడి సెంటర్లలో పోషక లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారి బరువును చాతిని కొలవాలని లోపం ఉన్నవారికి బాలామృతం ప్రోటీన్లు ఉన్న ఆహార పదార్థాలను ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు చేల తండాకు అంగన్వాడి బిల్డింగ్ మంజూరు అయిందని స్థల పరిశీల చేయాల్సిందిగా తాసిల్దార్ కి తెలిపారు అంగన్వాడీలలో వసతుల కల్పనకు నిధులు మంజూరి చేసినట్లు తెలిపారు పనులను వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీవో నారాయణరెడ్డి కి తెలిపారు ఎంఆర్ఈజీఎస్ లో భాగంగా మహిళ భరోసా మంజూరు చేసిన పనులను గ్రౌండ్ చేసి త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. పంచాయతీరాజ్ ఏఈలు సిసి రోడ్లు నిర్మాణాల పనులు మార్చి 15వ తేదీలోగా ఎఫ్టీవోలు జనరేటర్ చేయాలన్నారు కమనీ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు మండలానికి రెండు మంజూరయ్యాయని పోలుమల్ల గ్రామాలలో స్థల పరిశీలన చేయాలని పేర్కొన్నారు రైతు వేదికల వద్ద వాడుకంలో లేని టాయిలెట్స్ రిపేరు చేయాలని సూచించారు.ఎం సి రిజిస్ట్రేషన్లు ఇచ్చిన లక్ష్యాలను గ్రామాల వారిగా డాక్టర్ అమూల్య ను అడిగి తెలుసుకున్నారు సాధారణ ప్రసవాలు సిజేరియన్ గురించి డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు ప్రసవాలు ఎక్కువగా ప్రభుత్వ దావకానాలలో జరిగే విధంగా చూడాలని వీటిపై మహిళలకు అవగాహన పెంచాలని తెలిపారు పిహెచ్సి బిల్డింగ్ కొరకు స్థల పరిశీలన చేయాల్సిందిగా ఆదేశించారు మందుల వివరాల వాటి రిజిస్టర్ హాలో నమోదు చేస్తున్నారా లేదా డాక్టర్ ను అడగగా స్టాక్ ఎంట్రీ నమోదు చేయడం లేదని తెలుపగా ఫార్మసిస్ట్ యాదగిరి పై కఠిన చర్యలు తీసుకోవాలని డాక్టర్ ను ఆదేశించారు. మండల అధికారులు ఉద్యోగులు తప్పక హెల్మెట్ ధరించాలని ఉద్యోగ భద్రత తో పాటు కుటుంబ బాధ్యత కూడా నెరవేర్చాలని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సీటు బెల్టు కూడా పెట్టుకోవాలని ఇది తప్పక పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ హార్టికల్చర్ అధికారి నాగయ్య, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, తాసిల్దార్ అమీన్ సింగ్, మండల ఏ ఈ కళ్యాణ్ ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అఖిల్, ఏవో అనీషా, రామకృష్ణ, ఎంపీ ఓలు ఏపీవోలు ఏపీఎం లు మండల అధికారులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ కేంద్రంగా జోరుగా మట్టి దందా

## - మట్టి అమ్ముతూ లక్షలు ఆర్జిస్తున్న ప్రైవేట్ వ్యక్తులు

## - అనుమతులు లేకుండానే రేయనక, పగలనక ప్రభుత్వ భూముల్లో మట్టిని తరలిస్తున్న వైనం

## - పట్టించుకోని రెవిన్యూ, మైనింగ్ అధికారులు

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 28 ప్రభాతవార్త*







హుజూర్‌నగర్ కేంద్రంగా మరోసారి అక్రమంగా మట్టి దందా చేస్తున్న పరిస్థితి మున్సిపాల్టీ పరిధిలో గత కొంతకాలంగా కొనసాగుతుంది. స్థానికంగా ఉన్న కొంతమంది నేతలు సిండికేట్‌గా మారి ప్రోక్లయిన్ల సహాయంతో రేయనక, పగలనక అక్రమంగా మట్టి తరలిస్తూ లక్షలు ఆర్జిస్తున్న పరిస్థితి హుజూర్‌నగర్‌లో ఉంది. పట్టణంలోని ఫణిగి రిగట్టువద్ద ఉన్న గుట్టలతోపాటు మగ్దూంనగర్, ఎర్రగట్టు తదితర ప్రాంతాల నుంచి ప్రభుత్వ భూములలో అను మతి లేకుండా మట్టితవ్వుతూ మట్టిని య థేచ్ఛగా కొంతమంది తరలించి ఇండ్ల నిర్మాణానికి, రియల్ వెంచర్లకు అమ్ముకుంటున్న సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. పట్టణంలో రహదారుల నిర్మాణానికి అ నుమతులు తెచ్చుకొని మట్టి తరలిస్తున్నట్లు చెప్పుకుంటున్న పట్టణంలో అన్నిచోట్ల సిసి రోడ్ల నిరా ్మణమే కానీ మెటల్ రోడ్ల పనులు జరగడం లేదనే విషయం మున్సి పల్ అధికారులు తెలి యజేస్తున్నారు. గత కొంతకాలంగా ఈ మట్టి దందాల వెనుక అధికార పార్టీకి చెందిన కొంతమంది హస్తం ఉన్నట్లు పుకార్లు షికార్లు చేస్తునా న్నయి. ఈ విషయంలో గతంలో మేళ్లచెరువు ప్రాంతం నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న విషయంలో పోలీస్ అధికారుల తనిఖీలో దందా బయ టపడిన వారిని రాజకీయ ఒత్తిళ్లవల్ల వదిలేశారని వార్తలు గుప్పు మంటున్నాయి. అసలు ఇక్కడ వ ంట్టి తరలింపులో ప్రభుత్వ మైనింగ్ అధికారుల అనుమతులు లేకుండానే మట్టి నియ ధేచ్ఛగా తరలిస్తూ సొమ్ములు చేసుక ంటున్న పరిస్థితి కనపడుతుంది. ఇంత జరుగుతున్నా అటు మైనింగ్ అధికారులు కానీ, రెవిన్యూ అధికారులు గానీ ఈ విషయమై తవ వ్వకాల ప్రాంతాన్ని తనిఖీలు చేసిన దాఖలా లేకుండా పోయింది. ప్రతిరోజు దొంగ చాటుగా అర్ధరాత్రి వేళ నియో జకవర్గంలోని కొన్ని గ్రామాల నుంచి ఇసుక తోపాటు మట్టిని అక్రమంగా తరలి స్తున్నారని గ్రామీణ ప్రజలు, స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రివేళ ఈ మట్టి, ఇసుక టిప్పర్లు, లారీలు, ట్రాక్టర్లు వేగంగా నడుపుకు ంటూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నా పట్టించుకునే దికు ్కలేకుండా పోయింది. గతంలో పట్టణపరిధిలోని మఠంపల్లికి వెళ్లే రహదారిలో మగ్దూంనగర్ వద్ద మ ట్టి ట్రాక్టర్ బోల్తాపడి ఒక డ్రైవర్ మృతి చెందిన సంఘటన జరిగినా అధికారులకు చలనం లేకుండా పోవడం పట్ల విమర్శలు పెల్లుబికుతునా న్నయి. ఈ మట్టి, ఇసుక దందా విషయంలో కొంత మంది అధికారులకు ముడుపులు అందుతుండటంతోపాటు కొంతమంది పార్టీ నేతల ఆదేశాలు ఉన్నట్లు వార్తలు గుప్పుమంటున్నాయి.ఇప్ప టికైనా అధికారులు ఈ విషయంలో పూర్తి స్థాయిలో పరిశీలన చేసి అక్రమార్కులకు అడ్డుకట్ట వేసి ప్రభుత్వ భూముల్లో నుంచి మట్టి, వాగులు, కాలువల నుంచి ఇ సుక అనుమతి లేకుండా తరలించకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# 30న జాతీయ భద్రతా వారోత్సవాలు

## - రవాణ, పోలీస్‌శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ హెల్మెట్ ర్యాలీ

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 28 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలో ఈనెల 30 గురువారం రోజున జాతీయ భద్రతా వారోత్సవాల్లో భాగంగా రవాణ, పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో మోటార్ సైకిల్, హెల్మెట్ ర్యాలీతోపాటు పట్టణంలో ఉన్న లారీ ఓనర్స్ అసోసియేషన్‌లో రోడ్డు భద్రతా నియమాల విషయంలో డ్రైవర్లకు, వాహనదారులకు అవగాహన కార య్రక్రమం నిర్వహిస్తున్నట్లు లారీ ఓనర్ ్స అసోసియేషన్ అధ్యక్షుడు కోతి సంపత్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిలా ్ల రవాణ అధికారి సురేష్‌రెడ్డి,కోదాడ ఎంవీఐ మహ్మద్ జిలానీ,సిఐ జి.చరమందరాజు,ఎస్‌ఐ జి.ముత్తయ్య లు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అని ్న పాఠశాలల యజమానులు, ఆటో, కారు, లారీ డ్రైవర్లు, ద్విచక్ర వాహ నదారులు,ప్రైవేట్ ట్రావెల్ ్స నిర్వాహకులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు పాల్గొనాలని తెలిపారు.

# ఎవరైనా హద్దు మీరి అతిక్రమించినట్లయితే కఠిన చర్యలు

## -34.22 ఎకరాల ప్రభుత్వ భూములు స్వాధీనం

## -మిర్యాలగూడ తహాశీల్ధార్ హరిబాబు



*మిర్యాలగూడ, జనవరి 28 ప్రభాతవార్త*

ప్రభుత్వ భూముల పరిరక్షణ ధ్యేయంగా ముందుకు పోతున్నామని, మిర్యాలగూడ మండలంలోని అన్ని గ్రామాల్లోప్రక్షాళన జరుగుతుందని తహాశీల్ధార్ హరిబాబు అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో 34.22 ఎకరాల ప్రభుత్వభూములను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రాయినిపాలెం గ్రామంలోని సర్వేనెం: 71లో 25 ఎకరాలు, సర్వే నెం: 414లో2.10 ఎకరాలు, అలగడప రెవిన్యూ గ్రామ పరిధిలోని సుబ్బారెడ్డిగూడెంలో సర్వే నెం: 795లో 7.12 ఎకరాలు సిబ్బందితో కలిసిపరిశీలించి సర్వే చేసినట్లు తెలిపారు. భూములు అన్యాక్రాంతం కాకుండా హద్దులు ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అయా గ్రామాల్లో రెండు దశాబ్ధాల క్రితం పేదలకు పంపిణి చేసేందుకు అప్పటి ప్రభుత్వం పట్టాదారులకు పరిహారం చెల్లించిమరి భూములు సేకరించినట్లు తెలిపారు. కొంత ప్రభుత్వ భూములను కేటాయించారని, కానీ పంపిణీ జరగలేదని, కొన్ని చోట్ల పంపిణీ జరిగినప్పటికీలబ్దిదారుల భూములపై లేనట్లుగా గుర్తించినట్లు తెలిపారు. గతంలో ఉన్న వాటిని రద్దు చేసి భూములను తిరిగి ప్రభుత్వపరం చేసినట్లు తెలిపారు.ఈ భూములు కబ్జాల పాలు కాకుండా హద్దులు ఏర్పాటు చేసి బోర్డులు పాతినట్లు తెలిపారు. ఈ భూములను ఏదైనా ప్రభుత్వ కార్యాలయానికి కాని,విద్యాలయాలకు గాని, ఇతర ప్రభుత్వ అవసరాలకు కానీ వినియోగించనున్నట్లు తెలిపారు. ఎవరైనా హద్దు మీరి అతిక్రమించినట్లయితేకఠిన చర్యలు తప్పవన్నారు. అయన వెంట అర్ఐ సత్యనారాయణ, సర్వేయర్ ఖదీర్‌లున్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రి అందజేత

*నేరేడుచర్ల జనవరి 28 ప్రభాతవార్త*

నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంగళవారం పదివేల రూపాయల విలువగల క్రీడా సామాగ్రిని పి ఎం జె ఎఫ్ లయన్ రేపాల మదన్మోహన్ అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల శారీరక మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కోరారు ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి మాజీ అధ్యక్షుడు పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి లయన్ కంభంపాటి కోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి సభ్యులు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి సరికొప్పుల నాగేశ్వరరావు ఉపాధ్యాయులు ఎం సైదులు రషీద్ ఖాన్ కొణతం వెంకటరెడ్డి ఎడవల్లి జానయ్య నెమ్మది వెంకటేశ్వర్లు పిడి ఎం యాదగిరి కురువెళ్ల శ్రీనివాసరావు మాధవి అన్నపూర్ణ భానుమతి నాగమణి తదితరులు పాల్గొన్నారు